ప్రజాశక్తి
కృష్ణా

గురువారం
జనవరి - 4
2018
పేజీలు 12

కోతుల దాడిలో 8 మందికి గాయాలు

కంచికచర్ల: కంచికచర్లలో కోతులు దాడి చేసిన ఘటనలో రెండేళ్ల చిన్నారితో సహా ఎనిమిది మందికి గాయాలయ్యాయి. బాధితుల కథనం మేరకు బుధవారం ఉదయం 7.30 గంటల సమయంలో వసంత కాలనీలో కోతులు స్వైరవిహారం చేశాయి. మహిళలతో పాటు చిన్నారులు ఆడవాళ్ళపై దాడి చేసి గాయపరిచాయి. కోతుల మిగతా 4లో



స్కూటీపై వెళ్తున్న మహిళపై దాడికి దిగిన కోతి



గంపలగూడెంలో ఎమ్మెల్యే, ఎంపిపి మధ్య వాగ్వాదం

నిలదీతల పర్వం

- ఇళ్ల స్థలాలు..పింఛన్ల సమస్యలపై లబ్ధిదారులు ఆగ్రహం
- రెండోరోజూ తగ్గిన జోరు

జిల్లాలోని అన్ని మండలాల్లో జన్మభూమి గ్రామసభలు జరుగుతున్నాయి. ఇళ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్‌కార్డులు, పింఛన్లు, విద్యుత్, పంటలకు నష్టపరిహారం తదితర సమస్యలపై ప్రజలు, వివిధ పార్టీల నాయకులు నిలదీస్తున్నారు. ప్రజల నుంచి నిరసనల షాక్ తగులుతుండటంతో ప్రజాప్రతినిధులు, అధికారులు నీళ్లు నమలాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి.

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

రెండో రోజు జన్మభూమిలో ప్రజల హాజరు శాతం తగ్గింది. ఎమ్మెల్యేలు, మంత్రుల సందడి కనిపించలేదు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, అధికారులతో మమ అనిపించారు. గత నాలుగు జన్మభూముల్లో ఇచ్చిన అర్జీలు ఇంకా పరిష్కారానికి నోచుకోకపోవడంపై పలుచోట్ల నిరసనలు వెల్లువెత్తాయి. నూజివీడు 4వ వార్డులో సిపిఎం, వైసిపి నాయకులు జన్మభూమి కార్యక్రమంలో బైఠాయించి నిరసన తెలిపారు. సిపిఎం పట్టణ కార్యదర్శి జి.రాజు, వైసిపి పట్టణ అధ్యక్షులు పి.సత్యనారాయణ దీనికి నాయకత్వం వహించారు. మోపిదేవి మండలం పెదకళ్ళేపల్లి జన్మభూమిలో పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్ బ్రిడ్జి నిర్మాణ పనుల జాప్యంపై డ్రెయినేజీ అధికారులను మందలించారు. చందర్లపాడు మండలం కాండ్రపాడు గ్రామంలో రెండేళ్ల నుండి మరుగుదొడ్లకు బిల్లులు చెల్లించడం లేదంటూ అధికారులకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి నిరసన తెలిపారు. నిరసన తెలియజేసిన వారిలో ఎంపిపి కె.రవి, సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఎంపిటిసి షిషం తదితరులు ఉన్నారు. పెడన పట్టణంలో 5వ వార్డులో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో లబ్ధిదారుల ప్రశ్నలకు జవాబు చెప్పలేక అధికారులు తలలు దించుకున్నారు. గడిచిన నాలుగు జన్మభూముల్లో ఇచ్చిన అర్జీలకు ఇంతవరకు ఎందుకు పరిష్కారం చూపించలేకపోయారని నిలదీశారు. ఇళ్లస్థలాలు, రేషన్‌కార్డుల సమస్యలపై పలుచోట్ల నిలదీతల పర్వం కొనసాగింది. చందర్లపాడు మండలం కాండ్రపాడు గ్రామంలో మరుగుదొడ్లు నిర్మించిన వారికి రెండేళ్లుగా ఎందుకు బిల్లులు చెల్లించటం లేదనీ, పింఛన్ల సమస్యలపై వైసిపి ఆధ్వర్యంలో గ్రామస్తులు నిలదీశారు. మొవ్వ మండలం కోసూరులో ఇళ్ల స్థలాల సమస్యలపై సిపిఎం మండల కార్యదర్శి శీలం ప్రకాశరావు, నాయకుడు కూరపాటి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. పామర్రు మండలం ఉరుటూరులో మురుగునీటి సమస్యపై రైతులు ఆగ్రహం వ్యక్తంచేశారు. గంపలగూడెం మండలం వినగడపలో వైసిపికి చెందిన తిరువూరు శాసనసభ్యులు కొక్కిలిగడ్డ రక్షణనిధి, టిడిపికి చెందిన గంపలగూడెం ఎంపిపి కోటగిరి శ్రీనివాసరావుకు మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం చేసుకుంది. పింఛన్లు, ఇళ్లస్థలాల సమస్యలపై ఎమ్మెల్యే ప్రశ్నించగా ఎంపిపి ఖండించారు.

కాండ్రపాడులో నిలదీసిన గ్రామస్తులు

చందర్లపాడు : చందర్లపాడు మండలం కాండ్రపాడు గ్రామంలో జన్మభూమి మిగతా 4లో



నూజివీడులో నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

రెండుగా చీలిన పాలకవర్గం ▲ 12లో

మిగులు భూముల పంపిణీకి కృషి ▲ 5లో

మౌనమేలనోయి..?

పేదల కోసం కొనుగోలు చేసిన భూమిని పంపిణీ చేయకపోవడంపై విమర్శలు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

గోసంఘం భూముల ఊసెత్తితే ఇటు పాలకులు, అటు అధికారులు మౌనం వహిస్తున్నారు. నిరుపేదల కోసం కొనుగోలు చేసిన 25 ఎకరాల భూమి కళ్లముందు కనిపిస్తున్నా పంపిణీ చేయకుండా తొక్కిపెట్టడంలో ఆంతర్యం ఏమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గత ప్రభుత్వం ఆఖరి నిమిషంలో గోసంఘం భూములను బెల్ కంపెనీ విస్తరణకు కేటాయించాలన్న నిర్ణయం చేయటంతో నిరుపేదలు ఒకడుగు వెనుక్కు తగ్గారు. బెల్ కొత్త యూనిట్ నెలకొల్పితే యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని సరిపెట్టుకున్నారు. దీని వెనుక పూర్వాపరాలు ఈ విధంగా ఉన్నాయి.

నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ ప్రజా సంఘాల ఐక్య వేదిక, సిపిఎం పట్టణ కమిటీ 2010లో నిరవధిక నిరాహార దీక్షలు చేశాయి. అప్పటి జాయింట్ కలెక్టర్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్ శిబిరాన్ని సందర్శించి ఇళ్ల స్థలాలు, ఇళ్లు కట్టించి ఇస్తామని స్పష్టమైన హామీ ఇవ్వటంతో దీక్షలను విరమించారు. అప్పటికే దేశాయిపేటకు (28వ వార్డు) చెందిన 25 ఎకరాల గోసంఘం భూములను ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వం కొనుగోలు చేసింది. పట్టణానికి చెందిన 17,700 మంది లబ్ధిదారులను గుర్తించి ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు రంగం సిద్ధం చేసింది.

ఈ తరుణంలో బెల్ యూనిట్‌ను విస్తరణాంశం తెరపైకొచ్చింది. పట్టణ పరిధిలో భూములను కేటాయించాలని కేంద్రం కోరటంతో రాష్ట్ర పాలకుల దృష్టి గోసంఘం భూములపై పడింది. తొలుత ఈ ప్రతిపాదనకు స్థానికులు అభ్యంతరం పెట్టినా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని వెనక్కు తగ్గారు. ఈ ప్రక్రియ కొనసాగుతున్న తరుణంలో టిడిపి అధికారంలోకి వచ్చింది. బెల్ విస్తరణ యూనిట్‌ను పామర్రు మండలం నిమ్మకూరు గ్రామానికి తరలించి స్థానికుల మనోభావాలను దెబ్బకొట్టింది. అప్పటి నుంచి (మూడున్నరేళ్లు) గోసంఘం భూములు ఖాళీగానే ఉంచింది తప్ప నిరుపేదలకు పంపిణీ చేసేందుకు చేతులు రాలేదు.

అసలు గోసంఘం భూములను ఏమి చేయదల్చుకున్నారో తేటతెల్లం చేయటంతో పాటు పట్టణ నిరుపేదలకు పట్టాలు పంపిణీ చేయాలని లేదా జిప్లస్-3 ఇళ్లు కట్టించి ఇవ్వాలని సిపిఎం మచిలీపట్నం పట్టణ కమిటీ డిమాండ్ చేయటంతో పాటు ఆందోళన దిశగా అడుగులు వేస్తోంది. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత 16,600 లబ్ధిదారులను గుర్తించిందని, అందులో 6,000 మందికి రుద్రవరంలో జిప్లస్-3 ఇళ్లు కట్టించి ఇచ్చేందుకు ప్రతిపాధించిందని, మిగిలిన లబ్ధిదారులకు గోసంఘం భూముల్లో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని పట్టుబడుతోంది. స్థానిక 26,27,28,29,30,31,32 వార్డులకు చెందిన లబ్ధిదారులకు ఇందులో అవకాశం కల్పించాలని సూచిస్తోంది. ఈ నెల ఏడు, ఎనిమిది తేదీల్లో పై వార్డుల్లో జరగబోయే మిగతా 4లో

రైతులకు నేటికీ అందని నష్ట పరిహారం

వత్సవాయి: నష్టపోయిన రైతులకు నేటి వరకు కూడా నష్టపరిహారం ఇవ్వలేదని వేములనర్వ గ్రామానికి చెందిన మేదరమెట్ల నాగేశ్వరరావు, వి వెంకటేశ్వరరావు, వి నరసింహారావు, చావా సాంబయ్య, సూర్యదేవర సూరయ్య తదితరులు జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో బైఠాయించారు. బుధవారం మండలంలోని కంభంపాడు, వేములనర్వ గ్రామాల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేములనర్వ గ్రామంలో గ్రామస్తులు వారి సమస్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 1973 నుండి నేటి వరకు కూడా నష్టపరిహారం ఇవ్వలేదని, 34 సంవత్సరాలు అవుతుందని, అన్ని గ్రామాలకు ఇచ్చారని, కంభంపాడు, తాళ్లూరు గ్రామాలకు కూడా నష్టపరిహారం ఇవ్వాలని వేములనర్వ గ్రామ రైతులు ఏం పాపం చేసుకున్నామని అన్నారు. 14 ఎకరాల 16 సెంట్ల భూమి 20 నుండి 30 మంది రైతులు సాగు చేసుకోగా అప్పట్లో ఖమ్మం, వత్సవాయి నుండి కంభంపాడుకు రోడ్డు విస్తరణలో భాగంగా కొందరు రైతుల పొలాలు పోయాయని వారికి నేటికి కూడా నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. కోర్టుకు వెళ్లకుండా అధికారుల చుట్టూ తిరుగుతుంటే ఎవరూ పట్టించుకోవడం లేదని, వేములనర్వ గ్రామానికి చెందిన అల్లుడు జిల్లా కలెక్టర్‌గా చేసినప్పుడే మా సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. రోడ్డు పోశారు కానీ డబ్బులు ఇవ్వలేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలన్నారు. సాయి గ్రూపుకు డబ్బులు పడలేదని వారు తెలిపారు. మరి ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఎం వెంకటేశ్వరరావు,



జగ్గయ్యపేటలో సీమంతాలు నిర్వహిస్తున్న అధికారులు

ఎండిఓ జయచంద్రగాంధీ, ఎంఆర్ఓ బోజరాజు, ఎంపిపి జొన్నలగడ్డ సుచరిత, ఎంపిటిసి ఎల్ కమల, గ్రామసర్పంచులు వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి, పద్మావతి, ఎపిఎం సోమేశ్వరి, ఎపిఒ ప్రసాద్, హౌసింగ్ ఎఇ అప్పారావు, ఇఒఆర్‌డి వెంకటేశ్వరరావు, ఎంఇఒ నాగరాజు నాయక్‌లు వెటర్నరీ డాక్టర్ రాజు, ఎఒ పిఎం కిరణ్, అడిషనల్ సిడిపిఓ ఉదయశ్రీ, వైద్యాధికారి నరసింహనాయక్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం సంక్రాంతి చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. మెడికల్ కిట్లను కూడా పంపిణీ చేశారు. ముందస్తుగా చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని టివిల్లో తిలకించారు.

జగ్గయ్యపేట: జగ్గయ్యపేట పట్టణంలో రెండో రోజు జన్మభూమి కార్యక్రమం 4వ వార్డు కౌన్సిలర్ గరిక తిరుపతయ్య అధ్యక్షతన జరిగింది. తమది పూర్తిగా ఎస్‌టి వార్డు అని, తమకు సర్వే నెంబరు 322లో 1979లో ప్రభుత్వం 13 ఎకరాల చిల్లర ఇళ్లప్లాట్లకు భూములు కేటాయించిందని, తాము గృహ నిర్మాణాలు చేసుకుని నివసిస్తున్నామని, తాము నివసించే ప్రాంతాన్ని నిషేధిత భూముల జాబితాలో చేర్చి ఈనామ్‌భూములు అంటున్నారని దీంతో ఏడాదిన్నర కాలంగా అమ్మకాలు, కొనుగోళ్లు , రిజిస్ట్రేషన్లు నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే నిషేధిత భూముల జాబితా నుండి తమ నివాస ప్రాంతాల భూములను తప్పించాలని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్‌కు వినతిపత్రం అందచేశారు. వినతిపత్రంపై ఎమ్మెల్యే స్పందిస్తూ ఇప్పటికే ప్రభుత్వం ఈనామ్ భూముల వ్యవహారం మీద చర్చిస్తోందని, త్వరలోనే పరిష్కారం జరుగుతుందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్ కూడా ఈనామ్ భూముల సమస్య వల్ల ఎస్‌టి కుటుంబాలు చాలా ఇబ్బందులు పడుతున్నాయని, ఆర్థిక లావాదేవీలు నిలిచిపోయాయని, ప్రభుత్వం వెంటనే పరిష్కారం చూపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యార్డు వైస్‌ఛైర్మన్ గఫూర్, కమిషనర్ పి రమేష్, స్పెషల్ ఆఫీసర్ రెడ్డి, ఫ్లోర్‌లీడర్ యలమంచిలి రాఘవ తదితరులు పాల్గొన్నారు.పట్టణంలో 2వ రోజు జన్మభూమి కార్యక్రమం 5వ వార్డులో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్, కౌన్సిలర్ యలమంచిలి రాఘవేంద్రరావు అధ్యక్షతన జరిగింది. గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. పౌష్టికాహారం ప్రాముఖ్యతని కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఇంటూరి రాజగోపాల్, అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి, వీరమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

కృష్ణాజలాల పైపులైన్ల పనులపై సమీక్ష

జగ్గయ్యపేట: జగ్గయ్యపేట పట్టణానికి కృష్ణానది జలాల పథకం మంజూరైన నేపథ్యంలో 800ల మీటర్ల మేర పైపులైన్ల ఏర్పాటు పూర్తయ్యిందని, పనులు చురుగ్గా సాగుతున్నాయని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్‌కు పబ్లిక్ హెల్త్ డిఇ ఫణిభూషన్‌రావు, ఇంజనీరింగ్ డిఇ శశిధర్‌లు నివేదించారు. సోమవారం జరిగిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యేకు పైపులైన్ల ఏర్పాట్ల ప్రగతిని వారు వివరించగా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే వారిని ఆదేశించారు. కార్యక్రమంలో టిడిపి ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

పెనుగంచిప్రోలు: స్థానిక కెవిఆర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు టాటాట్రస్ట్ సౌజన్యంతో నూతనంగా నిర్మించనున్న టాయిలెట్స్, హ్యాండ్‌వాష్ నిర్మాణ పనులకు బుధవారం ఎన్ఎస్‌పి డిసి ఛైర్మన్ వేగినేటి గోపాలకృష్ణ మూర్తి, గ్రామ ఉపసర్పంచ్ చింతల వెంకట సీతారామయ్యలు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఆళ్ల రాంబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నాయి బ్రాహ్మణుల క్యాలెండరు ఆవిష్కరణ

నాయిబ్రాహ్మణుల క్యాలెండర్ ఆవిష్కరణ

జగ్గయ్యపేట : పట్టణానికి చెందిన క్షౌర వృత్తిదారులు బుధవారం క్షౌర వృత్తిదారుల క్యాలెండరును ఆవిష్కరించారు. నాయిబ్రాహ్మణుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.యాదయ్య, పుల్లారావు, ప్రదీప్, గరుడా చలం నాయకులు దేవరకొండ శ్రీనివాసరావు, సాంబశివరావు పెద సంఖ్యలో నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఎందుకు మంజూరు చేయలేదు ?

మునునూరు: ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయలేదని సూరేపల్లి గ్రామస్తులు ప్రజాప్రతి నిధులను ప్రశ్నించారు. మండలంలోని సూరేపల్లిలో జరిగిన గ్రామసభలో టిడిపి నూజివీడు నియోజకవర్గ ఇన్‌చార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు మాట్లాడారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల పనితీరు ఎలగ ఉందో తెలపాలని కోరారు. ఇళ్ళు లేని తమకు స్థలాలు మంజూరుచేయాలని కొందరు పేదలు అర్జీలు అందజేశారు. 70 సంవత్సరాలు తమకు కూడా ఎందుకు పింఛన్లు ఇవ్వటం లేదని కొందరు వృద్ధులు ప్రశ్నించారు. అనంతరం పోలీసులు వచ్చి వారిని వారించి పంపించి వేశారు. ట్రాన్స్‌కో ఎఇ రమేష్‌బాబు మాట్లాడుతుండగా పలువురు రైతులు గ్రామంలోని వీధి స్థంభాల నుంచి వెళ్లే వైర్లు ఇళ్లపై వేలాడుతున్నారని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని, పంట పొలాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొందని నిలదీశారు. ఈ కార్యక్రమంలో నూజివీడు టిడిపి నాయకులు అట్లూరి వెంకటరవీంద్ర, జెడ్పీటీసీ చిలుకూరి వెంకటేశ్వరరావు, ఎంపిపి మల్లిపెద్ది మదుసూధనరావు, తహశీల్దార్ కె.బి.సీతారామ్,ఎంపిడిఒ కె.పార్థసారధి, ఇఒపిఆర్‌డి పి.శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం నాయకులను అడ్డుకున్న పోలీసులు

తిరువూరు : జన్మభూమిలో ప్రజాసమస్యలపై అధికారులను ప్రశ్నించిన సిపిఎం కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. స్థానిక నగర పంచాయితీ పరిధిలో ఉదయం ఒకటో వార్డులో, సాయంత్రం రెండో వార్డులో జన్మభూమి మా ఊరి గ్రామ సభలను అధికారులు నిర్వహించారు. రెండో వార్డులో జరిగిన సభలో వివిధ పింఛన్లకు అర్జీలు పెట్టుకొని ఆన్‌లైన్‌లో నమోదైవున్న వారి పేర్లను ప్రకటించాలని, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని సిపిఎం నగర కార్యదర్శి ఎస్.వి.భద్రం, నాయకులు బి.వెంకటేశ్వరరావు, ఆకుల రవి, నల్లమోలు మధుసూదన్‌రావు, నూకల సత్యనారాయణ, ఎస్ఎఫ్ఐ నాయకులు చెరుకు సత్యనారాయణ, ఖదీర్, చెరుకు మోహనకృష్ణలకు తోడుగా వైసిపి కౌన్సిలర్లు రామవరపు లక్ష్మణరావు, వెలుగోటి విజయలక్ష్మి అధికారులను నిలదీశారు. ఈక్రమంలో సిపిఎం నాయకులనుద్దేశించి ఎస్ఐ లోవరాజు మీది



సిపిఎం నాయకులను అడ్డుకుంటున్న ఎస్ఐ

ఈవార్డు కాదు కదా, ఇక్కడకు వచ్చి గొడవ ఎందుకు చేస్తున్నారని వారిని అడ్డుకున్నారు. ప్రజాసమస్యలు పరిష్కరించాలని తాము కోరుతున్నామని పేర్కొన్నారు. పట్టణంలో అనేక సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారన్నారు. తిరువూరులో ఉన్న 50 పడకల ప్రభుత్వాసుపత్రి రోగులకు అందుబాటులో ఉండటంలేదని, కాన్పులు చేయాలంటే డాక్టర్లు లేరని, జనరేటర్ సౌకర్యం కూడా లేదని రామవరపు లక్ష్మణరావు పేర్కొన్నారు. అనంతరం ప్రజల నుంచి వచ్చిన అర్జీలను అధికారులు స్వీకరించారు. ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్ మరకాల కృష్ణకుమారి, వైస్‌చైర్మన్ సోమవ రపు వెంకటనరసింహారావు, కౌన్సిలర్లు మోదుగు రాజకుమారి, నిమ్మనపూడి విజయ్‌కుమార్, యంద్రాతి మాధవి, ఎఎంసి చైర్మన్ తాళ్లూరి రామారావు, మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్, ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యురాలు నల్లగట్ల సుధారాణి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కందిమళ్ల శేషగిరిరావు, వ్యవసాయ శాఖాధికారి బి.వెంకటేశ్వరరావు, ఆర్ఐ ప్రసాదరావు, సివిల్ సప్లయ్ డిటి తోకచిచ్చు రామచంద్రరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేష్, ఎఈ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వత్సవాయి మండలంలో గ్రామసభలు

వత్సవాయి: మండలంలోని ఆల్లూరుపాడు, వేమవరం గ్రామాల్లో గురువారం జన్మభూమి కార్యక్రమా లు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ జయచంద్రగాంధీ తెలిపారు వివిధ శాఖాధికారులు తప్పక హాజరు కావాలని కోరారు.

గతంలోనూ ఇలాగే చెప్పారు...?

ఉంగుటూరు : గత జన్మభూమి గ్రామ సభల్లోనూ..... ఇవిగో ఇళ్లస్థలాలు అని చెప్పారు?కానీ ఇవ్వలేదు అంటూ సిపిఎం నాయకులు అధికారులను ప్రశ్నించారు. ఉంగుటూరు మండలంలో తేలప్రోలు, చాగంటిపాడు, చికినాల బొకినాల గ్రామాల్లో బుధవారం అధికారులు జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహించారు. తేలప్రోలులో జరిగిన గ్రామసభలో సిసిఎం పార్టీ మండల నాయకులు అజ్మీర వెంకటేశ్వరావు,శనగల లక్ష్మారెడ్డి, మాగంటి సాంబశివరావు, సిహెచ్ రమేష్‌లు గ్రామ సమస్యలపై వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో గ్రామంలో 174 మందిని అర్హులను గుర్తించి ఇళ్లస్థలాలు ఇస్తున్నామని అధికారులు చెప్పారని,కానీ నేటికీ స్థలాలు ఇవ్వలేదన్నారు. ఇప్పుడా సంఖ్య 300లకు పెరిగిందని, పేదలు స్థలాలు లేక ఒక్కొక్క ఇంటిలో మూడు,నాలుగు కాపురాలు చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు.కొందరు ఇంటి అద్దెలు చెల్లించలేక నానా అవస్థలు పడుతున్నారన్నారు. సమస్య తీవ్రతను గుర్తించి ప్రభుత్వం తక్షణమే ఇళ్ళస్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామంలో ప్రభుత్వ స్థలాలు పలు ప్రాంతాల్లో ఖాళీగా ఉన్నాయని వాటిని సర్వేచేసి పేదలకు ఇళ్లస్థలాలుగా ఇవ్వాలని కోరారు.తలమాడు తెగులుతో మినుము పంట నష్టపోయిన రైతాంగానికి ఇంకా కొందరికి నష్టపరిహారం రాలేదని వెంటనే పరిహారం రైతులకు అందించాలన్నారు. రేషన్ కార్డులు,పింఛన్లు కోసం అర్హులు ఏళ్ల తరబడి ఎదురు చూడాల్సిన దుస్థితి ఏర్పడిందని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.దీనికి స్పందించిన తహ శీల్దారు ఎం.శ్రీని వాసు మండల సర్వేయర్‌ను పంపి సిపి ఎం నాయకులు చెప్పిన ఖాళీ స్థలాలు పరిశీలనకు పంపారు.

ప్రజాసమస్యలు పరిష్కారానికే సభలూ ఎంపిపి ఇందిర

గ్రామసభల ద్వారా ప్రజాసమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రణాళికా బద్దంగా చర్యలు చేపట్టడానికే ప్రభుత్వం జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపిపి గుదె ఇందిర అన్నారు. తేలప్రోలులో బుధవారం జరిగిన గ్రామసభలో ఆమె పాల్గొని ప్రసంగించారు.ఈకార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఆర్.యుగంధర్,తహశీల్దారు ఎం.శ్రీనివాసు, ఈవోపిఆర్‌డి ముత్తవరపు నరసింహారావు, గ్రామసర్పంచ్ భీవరపు హరిణికుమారి, ఎంపిటిసిలు జి.గంగ, టి.వాణి, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తేలప్రోలులో ఇళ్లస్థలాల కోసం 310,ఉపాధి హామీ జాబ్‌కార్డుల కోసం 6,వివిధ రకాలు పింఛన్లు కోసం 61,రేషన్ కార్డుల కోసం 55,గృహాల కోసం 32,వ్యక్తిగత మరుగుదొడ్ల కోసం 21 ధరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.చాగంటిపాడు,చికినాల గ్రామాల్లో జరిగిన గ్రామ సభల్లో పలు సమస్యలు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ గ్రామసభల్లో ఎంపిడివో పిఎస్ఆర్ ప్రసాద్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పి.గణేష్‌కుమార్, సిహెచ్ రాజశేఖర్, ఎంపిటిసి పి.గోపీచంద్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. చికినాలలో పింఛన్లు కోసం 6, రేషన్ కార్డుల కోసం 3,ఇళ్ల స్థలాల కోసం 2,గృహాల కోసం 2 ధరఖాస్తులు వచ్చాయని, చాగంటి పాడులో పింఛన్లు కోసం 12,రేషన్ కార్డుల కోసం 6,వివిధ పథకాలకు 7 ధరఖాస్తులు వచ్చినట్లు ఎంపిడివో పేర్కొన్నారు.


గోపవరం బస్టాండ్ లో పడివున్న మృతదేహం

వ్యక్తి అనుమానాస్పద మృతి

ముసునూరు: అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని గోపవరం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గోపవరం గ్రామంలో బుధవారం ఉదయం స్థానికలు ముసునూరు పోలీస్ స్టేషన్‌కు ఫోన్‌లో గోపవరంలోని వెంకటేశ్వర స్వామి గుడివద్ద వున్న బస్టాండ్ లో ఎవరో వ్యక్తి మృతి చెందివున్నారని సమాచా రం ఇవ్వగా హుటాహుటిన తమ సిబ్బందితో కలిసి వెళ్లి పరిశీలించారు. పశ్చిమగోదావరి జిల్లా లింగపాలెం మండలం ధర్మాజీ గూడెం గ్రామానికి చెందిన బండి రంగరావు (36)గా గుర్తించారు. నూజివీడు మండలం జంగంగూడెం గ్రామానికి శివ అనే యువతితో వివాహం జరిగింది. వారికి ఇద్దరు సంతానం. వీరు ధర్మాజీగూడెం గ్రామంలో కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. గత 20 రోజుల క్రితం ముసు నూరు మండలం గోపవరం గ్రామానికి చెందిన కంచర్ల వెంకటరమణ ఇంటికి తన భర్త వెళ్లారని బాధితుడి భార్య తెలిపారు. మంగళవారం తమ పిన్ని అయిన కంచర్ల వెంకటరమణ బంధువులు చనిపోగా ఆ దహన కార్యక్రమాల్లో పాల్గొన్నాడని తెలిపారు. ఆ తరువాత ఏమి జరిగిందో తెలియదు..బుధవారం ఉదయం చూడగా ఆతనిని గట్టిగా కొట్టి చంపినట్లు గా తెలుస్తుందని పర్కొన్నారు. భార్య బండి శివ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కె.శివనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


నల్లబెల్లం స్వాధీనం


నల్లబెల్లం స్వాధీనం చేసుకున్న పోలీసులు

విస్సన్నపేట : 666 కేజీల నల్లబెల్లం 37 బాక్సుల్లో ఆటోలోని బెల్లం, అమోనియో, స్పటికలను స్వాధీనం చేసుకున్నారు. ఈ నల్లబెల్లాన్ని నూజివీడు రూరల్ మండలం పోతురెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ యలమర్తి విజయ్ బాబుగా గుర్తించారు. నల్లబెల్లాన్ని విక్రయిస్తున్న వ్యక్తి విస్సన్నపేట అంబేద్కర్ సెంటర్లోని దుకాణా యజమాని సాధు సతీష్ చంద్ర వద్ద నుండి రూ.35వేలు విలువైన సారాయి తయారీ సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. తిరువూరు రోడ్డులోని వికాస్ కాలేజీ సమీపంలో మోటారు సైకిళ్లపై ఒక్కొక్కరు 50 కేజీల చొప్పున నాటు సారాకు ఉపయోగించే నల్లబెల్లపు మూటలను కొంత అమోనియా, స్పటికను స్వాధీనం చేసుకున్నారు. విస్సన్నపేట చుట్టు పక్కల గ్రామాల్లో నాటు సారా తయారీ దారులకు అమ్మడానికి వెళ్తున్న భుక్యా కృష్ణ మూర్తి, ధారావతు పండులకు నల్లబెల్లం విక్రయదారుడు సాధు ఆనందరావు అంబేద్కర్ సెంటర్లోని ఎ.కొండూరు రోడ్డులోని దుకాణా యజమాని వీరి వద్ద నుండి రూ.5 వేలు విలువైన సారా తయారీ సామాగ్రిని స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. ఈ విధంగా ఎవరైనా సారా తయారీ సామాగ్రి అమ్మితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని దీనిపై జిల్లా ఎస్పీ తగు చర్యలు తీసుకుంటారని ఎస్ఐ తులసీధర్ తెలిపారు.

మహిళపై అత్యాచార యత్నం

అవనిగడ్డ: పంచాయతీ పరిధిలోని తిప్పపాలెం గ్రామానికి చెందిన ఓ యువతిని సోమవారం రాత్రి అత్యాచారం చేయబోయిన కమ్మిలి హరీష్‌కుమార్‌ను అరెస్టు చేసినట్లు ఎస్ఐ మణికుమార్ తెలిపారు. సోమవారం రాత్రి 10గంటల సమ యంలో భర్తలేకుండాచూసి ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళపై హరీష్‌కుమార్ అత్యాచారం చేయ బోగా కేకలు వేయటంతో చుట్టుప్రక్కలవారు రాగా నిందితుడు పరారైనట్లు తెలిపారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదుచేసుకుని హరీష్‌కుమార్‌ను బుధవారం అరెస్టుచేసినట్లు ఎస్ఐ తెలిపారు.



మాటోరి సినిమా

మచిలీపట్నం
బృందావన్ : సప్తగిరి
శ్రీ వెంకటేశ్వర : జ్యామంజి
శ్రీ రామ్‌శాంతి : జవాన్
శ్రీ రామరాజు : హలో
సిరిక్రిష్ణ : ఒక్క క్షణం
సిరివెంకట్ : ఎంసిఎ
శ్రీ వినాయక్ : 2 కంట్రీస్
రేవతి : మళ్లీ రావా
మినీ రేవతి : జాలియట్ లవర్ ఆఫ్ ఇడియట్
శ్రీనటరాజ్ : ప్రోజెక్ట్

గుడివాడ
బొమ్మరిల్లు : సప్తగిరి ఎల్ఎల్‌బి
మినీ బొమ్మరిల్లు : మళ్లీ రావా
శ్రీలక్ష్మి : జస్టిస్ లీగ్
భాస్కర్ 70 ఎంఎం : ఎంసిఎ
భాస్కర్ 35 ఎంఎం : ఎంసిఎ
శ్రీరామ్ : ప్రేమిక
శ్రీ బ్రహ్మ : బాలకృష్ణుడు
సింధూర జీ3 : ఎంసిఎ
బాలాజీ : ఆక్సిజన్

నూజివీడు
ద్వారకా ఏసి : ఎంసిఎ
తిరుమల ఏసి : హలో
సత్యనారాయణ : ఇఊ
మినీ సత్యనారాయణ: రాజా ది గ్రేట్

ఆగిరిపల్లి
అను డీలక్స్ : ఎంసిఎ

విసన్నపేట
శ్రీనివాస : హలో
వెంకటేశ్వర : ఎంసిఎ
శ్రీరామ్ : ------

తిరువూరు
వెంకట్రామా : ఎంసిఎ
శ్రీకృష్ణా : సప్తగిరి ఎల్ఎల్‌బి
వెంకటేశ్వర : హలో
న్యూప్యాలెస్ : లలిత


నందిగామ
శ్రీ లక్ష్మిప్రసన్న : ------
విజయటాకీస్ : ఆక్సిజన్
మయూరి : సీత

జగ్గయ్యపేట
కమల : లక్కి
నటరాజ్ : టెన్
సాయికృప : మళ్లీరా..

చల్లపల్లి
సాగర్ : -------
కోమలా : హలో
కమల్ : ఎంసిఎ
శ్రీలక్ష్మి : వానవిల్లు

రైతు బజారులో కూరగాయల ధరలు
(కిలో.. రూ..లలో) (నిన్నటి ధరలు)

టమాటో	10	బీన్స్	34
వంకాయ	17	కాప్సికం	42
బెండ	26	చింత	24
పచ్చిమిర్చి	16	గుమ్మడి	15
కాకర	18	బూడిదగుమ్మడి	15
బీర	24	ఉసిరి	36
క్యారెట్	35	గోంగూర	50
దొండ	14	చిలగడదుంప	20
బంగాళదుంప	12	పెండలం	20
ఉల్లి	38	బొప్పాయి	22
గోరుచిక్కుళ్లు	20	వేరుశనగ	60
దోస	18	కొత్తిమీర	5
పెద్దసొర	8	పుదీనా	2
చిక్కుళ్లు	30	మామిడి	20
చామదుంప	33	అరటి	5
అల్లం	36	క్యాలీఫ్లవర్	10
వెల్లుల్లి	52	క్యాబేజీ	12
కంద	24	మునగ	10
బీట్రూట్	23	ఆకుకూరలు	1.50
కీరదోస	12	నిమ్మ	12




కోడి మాంసం ధరలు

రకం	ధర
హోల్‌సేల్	రూ.95
విత్ స్కిన్	రూ.165
స్కిన్ లెస్	రూ.175




కోడి గుడ్ల ధరలు

విజయవాడ	రూ. 3.75
హైదరాబాద్	రూ. 3.83
ప.గోదావరి	రూ. 3.75
తూ.గోదావరి	రూ. 3.75
విశాఖ	రూ. 3.80
చిత్తూరు	రూ 3.88
చెన్నై	రూ. 3.95
నామకల్	రూ 3.75



బులియన్ మార్కెట్



24 క్యారెట్లు : 3,004(గ్రాము) : 30,040 (10గ్రా)
22 క్యారెట్లు: 2,816 (గ్రాము) : 28,160 (10గ్రా)
వెండి : 39.11(గ్రాము) : 39,110 (కిలో)

గన్నవరం నుంచి విమానాలు బయలుదేరు వేళలు



న్యూఢిల్లీకి	సమయం	వారం
ఎయిరిండియా	09.05	ప్రతిరోజూ
ఎయిరిండియా	17.20	ప్రతిరోజూ
ఎయిరిండియా	20.40	ప్రతిరోజూ
హైదరాబాద్‌కు		
స్పైస్‌జెట్	09.35	ప్రతిరోజూ
ఎయిరిండియా	13.20	బుధవారం మాత్రమే
స్పైస్‌జెట్	14.40	మంగళవారం మినహా
ఎయిరిండియా	17.20	ప్రతిరోజూ
స్పైస్‌జెట్	17.35	ప్రతిరోజూ
ట్రూజెట్	21.55	ప్రతిరోజూ
బెంగళూరుకు		
స్పైస్‌జెట్	07.55	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	20.00	ప్రతిరోజు
చెన్నైకు		
ట్రూజెట్	07.55	ప్రతిరోజూ
స్పైస్‌జెట్	16.10	ప్రతిరోజూ
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మాత్రమే
స్పైస్‌జెట్	20.00	ప్రతిరోజు(వయా బెంగుళూరు)
తిరుపతికి		
ఎయరిండియా	07.55	బుధవారం మినహా
విశాఖపట్నానికి		
ఎయిరిండియా	10.55	బుధవారం మినహా
ఎయిరిండియా	15.35	బుధవారం మాత్రమే
వారణాసి(కాశీ)కి		
స్పైస్‌జెట్	14.40	మంగళవారం మినహా

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకలు జిల్లావ్యాప్తంగా బుధవారం జరిగాయి. పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

మొదటిపేజీ తరువాయి

కోతుల దాడిలో 8 మందికి గాయాలు

దాడిలో నాగవరపు హాసిని(2)కి తీవ్ర గాయమైంది. వెంటనే చిన్నారి కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం విజయవాడ ఆస్పత్రికి తరలించారు. మోగులూరు రామకృష్ణ, తోట కృష్ణ, టి వెంకటేశ్వరరావు, బి సాయిలకు గాయాలయ్యాయి. యువకులు స్కూటీపై వెళ్తుండగా స్కూటీ ఎక్కిన కోతి యువతి తలపై కూర్చుని భయబ్రాంతులకు గురిచేసింది.

నిలదీతల పర్వం

కార్యక్రమంలో అధికారులను నిలదీశారు. పింఛన్లు, మరుగుదొడ్ల బిల్లుల సమస్యలపై అధికారులపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మరుగుదొడ్లు నిర్మించిన వారికి రెండేళ్ల నుండి బిల్లులు ఇవ్వడం లేదని, కేవలం వైసిపి పంచాయతీ, గిరిజన సర్పంచి, గిరిజన ఎంపిటిసి అయినందునే కావాలనే వివక్షత చూపుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. జన్మభూమిలో కింద నేల మీద కూర్చొని వైసిపి నాయకులు, ఎంపిపి కస్తాల రవిబాబు, గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు నిరసన తెలిపారు. అధికారులకు పూలు చేతికి ఇచ్చి నిరసన తెలిపి సభ నుంచి వెళ్లిపోయారు. ఎంపిపి కస్తాల రవి, గ్రామ సర్పంచి గుగులోతు వెంకటేశ్వర్లు, ఉప సర్పంచి కొండా కృష్ణారెడ్డి, ఎంపిటిసి శేషమ్మ ఆందోళన వ్యక్తం చేశారు.

జన్మభూమిలో సిపిఎం ఆందోళన

మొవ్వ : జన్మభూమి–మాఊరు రెండో రోజైన బుధవారం కోసూరు, వేములమడ గ్రామాల్లో నిర్వహించారు. కోసూరులో ఇళ్ళస్థలాలు, సామాజిక పింఛన్లకోసం అధిక సంఖ్యలో అర్జీలు అందించారు. వేములమడలో మధ్యాహ్నం నుంచి నిర్వహిస్తుండగా సిపిఎం మండల కార్యదర్శి శీలం ప్రకాశరావు, కమిటీ సభ్యులు కూరపాటి కృష్ణమూర్తి, ఎస్‌టి కాలనీవాసులతో కలసి నివేశనస్థలాలు, పింఛన్లు, మౌలిక వసతులపై అధికారులను ప్రశ్నిస్తూ సభను అడ్డుకుంటుండగా మండల ప్రత్యేక అధికారి ఆదేశాలతో పోలీసులు వారిని పక్కకు నెట్టారు. గ్రామంలోని ఎస్‌టి కాలనీకి తాగునీరు, అంతర్గత రహదారులు లేక ఇబ్బందులు ఎదుర్కోవటంతో గతంలో రాస్తారోకో సైతం చేశామని, దీనిపై అధికారులు ఇప్పటి వరకు పరిష్కరించకపోవడంతో సమస్యలపై అధికారులు జవాబు చెప్పాలంటూ ఆందోళనకు దిగారు. తహశీల్దార్ రామ్‌నాయక్ స్పందించి వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, ఎంపిపి కిలారపు మంగమ్మ, ఎంపిడిఒ వి.ఆనందరావు, సర్పంచులు సిహెచ్.వి.వి.ఎన్.రాజు, మురారి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి ఎస్.ఎస్.అంజనాదేవి తదితరులు పాల్గొన్నారు.

మౌనమేలనోయి..?

ఐదో విడత జన్మభూమి–మావూరు కార్యక్రమంలో గోసంఘం భూములపై నిలదీసేందుకు లబ్ధిదారులను సన్నద్ధం చేస్తోంది.

ఆటల పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - పెనమలూరు

క్లిష్టమైన పోటీ ప్రపంచంలో కేవలం ప్రథమ శ్రేణిలో ఉతీర్ణత మాత్రమే సరిపోదనీ, విద్యార్థులు విశ్లేషనాత్మక విమర్శనాత్మక ఆలోచనా ధోరణిని అలవర్చుకోవాలని అందుకు క్రీడలు దోహదపడతాయని సిద్దార్ధ అకాడమీ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు సిద్దార్ధ సంస్థలకు ఆటపోటీలు ప్రారంభిస్తూ క్రీడాకారులను ఉద్దేశించి అన్నారు. కానూరులో కెసిపి సిద్ధార్థ ఆదర్ష్ రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూల్ లో 18 సిద్దార్థ సంస్థలకు ఆటల పోటీలు విద్యార్థులకు ప్రారంభించారు. ప్రిన్సిపల్ కె. భావనారాయణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడ ఏదొక క్రీడలో రాణింపు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు శౌరి రెడ్డి, రాఘవేంద్ర, రత్నకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై పిల్లలకు అవగాహన

గన్నవరం:గ్రామాల్లో పారిశుధ్య మెరుగుదలకు ప్రజలతో పాటు పిల్లలూ సహకరించాలని సర్పంచ్ కొలుసు మహాలక్ష్మి అన్నారు. బుధవారం మండలంలోని చిక్కవరంలో ఆత్మ గౌరవ దీక్షల్లో భాగంగా పారిశుధ్యంపై పిల్లలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహాలక్ష్మి మాట్లాడుతూ చదువుకుంటున్న పాఠశాలతో పాటు ఇళ్ల వద్ద కూడా చెత్తనుఆరు బయట పడేకుండా డస్ట్‌బిన్నులో వేయాలని చెప్పారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ పారేయడంతో మురుగు కాల్వలో పడటంతో అవిపూడిపోయి నీరు నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడియస్ సూపర్ వైజర్ పద్మావతి, హెచ్ఎంలు రాజబాబు, ఆనందయ్య పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేకి ఘన నివాళి



జగ్గయ్యపేటలో..

ప్రజాశక్తి-యంత్రాంగం

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకలు జిల్లావ్యాప్తంగా బుధవారం జరిగాయి. పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. **కైకలూరులో** నియోజకవర్గ బిసి ఫెడరేషన్ ఆధ్వర్యంలో సివిల్ కోర్టు ప్రాంగణంలో సావిత్రి చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. నియోజకవర్గ బీసీ ఫెడరేషన్ అధ్యక్షుడు గంగునేని వరప్రసాదు మాట్లాడారు. సంఘ ప్రధాన కార్యదర్శి బలే చిరంజీవి, సభా నిర్వహణ కార్యదర్శి మోదుగుమూడి లక్ష్మయ్య, కోశాధికారి వడ్లమన్నాటి పాండురంగారావు, మండల ప్రధాన కార్యదర్శి సైదు తిరుమల నాగేశ్వరరావు, కార్యదర్శి గుమ్మా రాము, ఆరేపల్లి దాసు, రాగాల ఉదయకుమార్, జంగం కోటేశ్వరరావు పాల్గొన్నారు. జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు వీరాబత్తిన సుధ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పి.రాధాకృష్ణ, బూరుబోయిన నరసింహస్వామి తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆమె చేసిన సేవలను కొనియాడారు. **మొవ్వలో** కూచిపూడి సిద్ధేంద్ర ఓరియంటల్ హైస్కూలులో హెచ్ఎం కె.ఎస్.జగదీశ్వరరావు మాట్లాడారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఎస్ఎంసి చైర్మన్ పర్వతం శ్రీలక్ష్మి, విశ్రాంత ఉపాధ్యాయుడు పాగోలు రమేష్‌బాబు, వెంకటరత్నం, కిషోర్, లక్ష్మికుమారి, సుందరమ్మ, నాగలక్ష్మి పాల్గొన్నారు. **నందిగామలో** సావిత్రిభాయి వేషదారణలో చిన్నారులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు చేసి అలరించారు. నెహ్రూనగర్ , పల్లగిరి మండల ప్రజాపరిషత్ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. నెహ్రూనగర్ ఎంపిపి పాఠశాల హెచ్ఎం బాణా వత్తు అమర్ నాయక్, ఉపాధ్యాయులు



నందిగామలో..

స్వర్ణలతా బొమ్మారెడ్డి పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **చల్లపల్లిలో** స్థానిక ఎన్‌టిఆర్ పార్కులో జెడ్పీటీసీ పి.కృష్ణకుమారి మాట్లాడారు. విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి నడకుదురు లీలాబ్రహ్మేంద్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రిటైర్డు ఇఒపిఆర్‌డి దాసి సీతారామరాజు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు కైతేపల్లి దాస్, వీఆర్వోలు తూము వెంకటేశ్వరరావు, ఘంటసాల కృష్ణమోహన్, ప్రజా సంఘాల నేతలు బత్తుల ప్రసాద్, కేశనకుర్తి శరత్‌బాబు తదితరులు పాల్గొన్నారు. **తిరువూరులో** బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక బోసుబొమ్మ సెంటర్‌లో సంక్షేమ సంఘం తిరువూరు నియోజకవర్గ అధ్యక్షులు ఆర్.ఆర్.కె.చారి, కార్య దర్శి కాలసాని నాగేశ్వరరావులు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు తీగల ఆంజనేయులు, ఎం.నాగేంద్ర, బత్తుల శ్రీనివాసరావు, మందా రామకృష్ణ తదితరులు నివాళులర్పించారు. **నూజివీడులో** శ్రీమానవతా ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ట్రస్ట్ ఎన్‌బి.ఇబ్రహీం, మానూరు ప్రసాద్ మాట్లాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమారి, సావిత్రి బాయ్ పూలే అవార్డు గ్రహీత పద్మ, కుమార్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ సంధ్యారాణి, సిహెచ్.రూబీ, వీణారాణిలను ఘనంగా సన్మానించారు. **జగ్గయ్యపేటలో** బిసి సంక్షేమ సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు గోనెల పద్మావతి ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయం వద్ద వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు పోలంపల్లి రాధమ్మ మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు పాల్గొన్నారు. **జి.కొండూరులో మండలం** గంగినేనిపాలెం ప్రాథమిక పాఠశాలలో సాయిత్రిబాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ఆర్.నాగేంద్రరావు ఉపాధ్యాయులు ఎ.సుందరయ్య, కిషోర్, బి.సునీతాబాయి, కనకపుష్ప, కె.నాగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు. **తిరువూరులోని** ఎస్సీ –2 బాలికల వసతిగృహంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.హరికృష్ణ, వార్డెన్ సరోజినిగ్రేస్ మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి చెరుకు సత్యనారాయణ, నాయకులు చేకూరి లోహిత్, షేక్ ఖదీర్, చెరుకు మోహన్‌కృష్ణ, డి.నరసింహారావు, బి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. గానుగపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో జయంతిని నిర్వహించారు. ఉర్దూ మహిళా ఉపాధ్యాయురాలును ఘనంగా సన్మానించారు. సావిత్రి బాయి పూలే జీవిత చరిత్రను ఉపాధ్యాయుడు రాంప్రదీప్ వివరించారు. మునకుళ్ల జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలతో పాటు అనేక పాఠశాలలో కూడా పూలే జయంతిని వేడుకలను ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి నిర్వహించారు. **అవనిగడ్డలో** పిఆర్‌టియు ఆధ్వర్యంలో మండల పరిధిలోని అశ్వారావుపాలెంలో పలువురు మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. పిఆర్‌టియు నాయకులు జి.వి.ఎస్.పెరుమాళ్ళు, గజేంద్రరావు తదితరులు పాల్గొన్నారు. మోపిదేవి జిల్లాపరిషత్ హైస్కూలులో పిఆర్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు



తిరువూరులో..

దేవరపల్లి సురేష్, పాఠశాల ప్రధానపాధ్యాయురాలు కె.రజనిదేవి, కొక్కిలిగడ్డ రమేష్, పి.వజ్రం, వై.వి.సుబ్బారావు, ఎ.సుహాసిని, సిహెచ్.నళిని, పెరుమాళ్ళు నివాళులర్పించారు. **గంపలగూడెంలో** యుటిఎఫ్, పిఆర్‌టియు మహిళా ఉపాధ్యాయినులను ఘనంగా సత్కరించారు. యుటిఎఫ్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో నివాళులర్పించారు. ఉపాధ్యాయినీలు విజయలక్ష్మీ, ఎం. జ్యోతిలను సన్మానించారు. మండల, అధ్యక్ష కార్యదర్శులు పి. వసంతరావు, ఎం. రవీంద్ర, ఉపాధ్యాయులు పి. కృష్ణయ్య, రత్నకుమార్, శ్రీను, ధర్మారాజు తదితరులు పాల్గొన్నారు. పిఆర్‌టియు ఆధ్వర్యంలో ఊటూకూరు, సత్యలపాడు, పెనుగొలను, గంపలగూడెం హైస్కూళ్లలోనూ, వినగడప యుపి పాఠశాలల్లో మొత్తం 113 మంది మహిళా ఉపాధ్యాయిలను సత్కరించారు. ప్రజాప్రతినిధులు సిహెచ్ రాజేశ్వరరావు, వై.పుల్లయ్యచౌదరి, డివి కృష్ణరావు, కోటగిరి శ్రీనివాసరావులు పాల్గొని ఉపాధ్యాయినీలను సన్మానించారు. పిఆర్‌టియు మండల కార్యదర్శి బూరుగు జమలయ్య, నాయకులు వెంకటరామయ్య, శేషిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. **గుడివాడలో** స్థానిక ఓల్డ్ టౌన్ మునిసిపల్ ఉన్నతపాఠశాలలో ఎస్‌టియు పట్టణ శాఖ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఎస్.టి.యు జిల్లా కార్యదర్శి డి.చంద్రశేఖర్ మాట్లాడారు. ప్రధానోపాధ్యాయిని జి.సుశీలను ఘనంగా సత్కరించారు. ఎస్‌టియు నాయకులు పి.లక్ష్మీ, పూజేశ్వరరావు, పి.శ్రీను, పి.వి.ఎన్.డి ప్రసాద్, పి.వి సత్యనారాయణ, డానియేల్, బాలరాజు, విజయ్‌కుమార్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. బిళ్ళపాడులో బామ్‌సెఫ్ రాష్ట్ర నాయకులు కారే విశ్వేశ్వరరావు, టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కారే జోసఫ్, నాయకులు రామకృష్ణ, వీరాచారి, నవీన్, సందేశ్ తదితరులు పాల్గొన్నారు.



గంపలగూడెంలో..

బుద్ధవరంలో రోడ్డు పనులు పూర్తి

ప్రజాశక్తి - గన్నవరం

గన్నవరం మండలం బుద్ధవరం గ్రామంలో తారు నిర్మాణ పనులు పూర్తయ్యాయి. అర్ అండ్ బి అధికారుల పర్యవేక్షణలో కాంట్రాక్టర్ పనులు శరవేగంగా చేశారు. గ్రామంలో ఉన్న రోడ్డుకు రెండు వైపు లా విస్తరణ చేసి మొత్తంగా అరవై అడుగుల తారు రోడ్డు వేశారు. ఈ రోడ్డును అజ్జంపూడి, అప్పారావు పేట, కేసరపల్లి దళితవాడ మీ దుగా సెంటర్ వరకు ఏర్పాటు చేస్తారు. ముందుగా బుద్ధవరం గ్రామపరిధిలో తారు రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. ఇక మిగిలిన గ్రామాల్లో కొత్త రోడ్డు ఏర్పాటు చేయాల్సి ఉందని అధికారులు చెబుతున్నా రు. కేసరపల్లి ఊర్లో పనులు వేగంగా చేస్తున్నారు. రోడ్డు విస్తరణ చేసి కంకర డస్ట్ పోశారు. తారు రోడ్డు నిర్మాణం చేసేందుకు కాంట్రాక్టర్ రంగం సిద్దం చేస్తున్నారు. ఈ నాలుగు గ్రామాల మధ్యలో రోడ్డు నిర్మాణం పూర్తయితే వాహనాల రాకపోలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తారని అంటున్నారు. విమానాశ్రయ విస్తరణలో బుద్ధవరం రోడ్డు కట్ అవుతోంది. దానికి ప్రత్యామ్నాయంగా అధికారులు బుద్ధవరం నుంచి కేసరపల్లి వరకు రోడ్డు నిర్మాణం చేస్తున్నారు. రోడ్డంతా పూర్తయిన తర్వాతవిమానాశ్రయం మధ్యలో వెళ్లే రోడ్డుని కట్ చేస్తారని చెబుతున్నారు.

ఆశ్రమంలో అన్నదానం

గన్నవరంరూరల్ : పోరంకిలోని వల్లూరివల్లి అనాధాశ్రమంలో బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమాన్ని లయన్స్ జిల్లా గవర్నర్ వివి సాయి వరప్రసాద్, జిల్లా కార్యదర్శి సిహెచ్ శ్రీనివాసరెడ్డి, రీజియన్ చైర్మన్ కె.కనకారావు, ఆల్ఇన్‌వన్ డివిఎన్ సుధాకర్, క్లబ్ అధ్యక్షులు సిహెచ్ వెంగలరెడ్డి, కోశాధికారి సిహెచ్ పేరిరెడ్డి తదితరులు నిర్వహించారు.

సంక్షేమ బోర్డు నిధులు దారిమళ్లించొద్దు

ప్రజాశక్తి - పెనమలూరు

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను దారిమళ్లించొద్దని సిఐటియు జిల్లా నాయకులు యు. త్రిమూర్తులు ఐటీ శాఖా మంత్రి నారాలోకేష్‌కు వినతి పత్రం సమర్పించారు. 30 ఏండ్ల పోరాటం చేసి కార్మికుల అండతో సాధించుకున్న సంక్షేమ బోర్డును ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని బోర్డు నిధులను భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికే కేటాయించాలని బుధవారం పోరంకి జన్మభూమి – మా ఊరు కార్యక్రమానికి విచ్చేసిన మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు తాడంకి నరేష్, జి.లక్ష్మీ ప్రసన్న, నార్నె వెంకట్రావు, కె.బాబూరావు, తదితరులు పాల్గొన్నారు.

కుల వ్యవస్థ నిర్మూనలకు పాటు పడిన ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే ఆధునిక భారతదేశ చరిత్రలో ధృవతారగా వెలుగొందుంతుందని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు కాట్రగడ్డ స్వరూపారాణి అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బుధవారం స్థానిక వికెఆర్ కళాశాలలో ఐద్వా ఆధ్వర్యంలో సభ నిర్వహించారు.

ఆధునిక భారత చరిత్రలో ధృవతార సావిత్రిబాయి పూలే...

ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్వరూపరాణి

ప్రజాశక్తి-గన్నవరం

కుల వ్యవస్థ నిర్మూనలకు పాటు పడిన ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే ఆధునిక భారతదేశ చరిత్రలో ధృవతారగా వెలుగొందుంతుందని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు కాట్రగడ్డ స్వరూపారాణి అన్నారు. దేశంలో తొలి ఆదర్శ ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బుధవారం స్థానిక వికెఆర్ కళాశాలలో ఐద్వా ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కొడాలి రాజేశ్వరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో స్వరూపారాణి మాట్లాడుతూ బ్రిటిష పాలనలో సాగిన సాంఘిక దురాచారాలు, సతీ సహగమనం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా మొక్కవోని దీక్షతో ఉద్యమించిన ధీశాలి అని కొనియాడారు. 1831లో జన్మించిన ఆమెకు సంఘ సంస్కర్త జ్యోతి రావు పూలేతో బాల్య వివాహం చేశారని తెలిపారు. వివాహానంతరం సావిత్రిబాయికి విద్యాభ్యాసం చేసి ఉపాధ్యాయ శిక్షణ ఇప్పించినట్లు చెప్పారు. కుల వ్యవస్థ నిర్మూలనకు, పీడిత ప్రజానీకం పట్ల ఆమె మనసులో ఆలోచనలను గుర్తించిన జ్యోతిరావు బాలికల పాఠశాల ప్రారంభించారన్నారు. ఆమె ప్రధానోపాధ్యాయనిగా బడి నడపడం ఉన్నత, అగ్రవర్ణాలకు నచ్చలేదని, దీంతో ఆమెపై వేధింపులకు, భౌతికదాడులకు పూనుకున్నట్లు చెప్పారు. అయినా మనోధైర్యంతో ముందుకు సాగి ఆడపిల్లలను విద్యావంతులుగా తయారు చేసిందన్నారు. సాంఘిక దురాచారాల నిర్మూలన కోసం జీవితమంతాపాటు పద్దారన్నారు. అందుకే ఆమె చరిత్రలో ధృవతారగా వెలుగొందుతుందని వివరించారు. ప్రస్తుతం ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల ఆడవాళ్లకు రక్షణ లేకుండా పోతుందన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో ఆడవాళ్ల సమస్యలపై పోరాటాలు చేస్తున్నట్లు వివరించారు. సీనియర్ న్యాయవాది అనుమోలు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహిళలకు చట్టాలున్నా సక్రమంగా అమలు కాకపోవడంతో వివక్ష కొనసాగుతుందని తెలిపారు. దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు పెరుగుతూనే ఉన్నాయన్నారు. సామాజిక చైతన్యంతో పోరాటం చేస్తేనే మహిళలకు రక్షణ ఉంటుందన్నారు. డాక్టర్ కొడాలి రాజేశ్వరి మాట్లాడుతూ ఆడ పిల్లలకు చదువు అవసరాన్ని ఆనాడే సావిత్రిబాయి గుర్తించి అందుకోసం పాటు పడటం గొప్ప విషయమన్నారు. ఆడది అబల కాదు సబల అని తన పోరాటాల ద్వారా నిరూపించిందన్నారు. కార్యక్రమంలో ఐద్వా గన్నవరం డివిజన్ కార్యదర్శి మల్లంపల్లి జయమ్మ, కళాశాల అధ్యాపకులు జ్యోతి భాస్కర్, అడవి రాణి పాల్గొన్నారు.



సదస్సుకు హాజరైన మహిళలు, విద్యార్థినులు

ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

గుడివాడ : ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని మూడు మునిసిపల్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్ధులకు అవసరమైన సౌకర్యాలను కల్పించారు. బుధవారం స్థానిక ఎజికె మునిసిపల్ ఉన్నత పాఠశాలలో రూ.50వేలు విలువగల పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. పాఠశాలల్లో వాటర్ ఆర్‌వో ప్లాంట్, ఆటవస్తువులు, లైబ్రరీలో పుస్తకాలు ఏర్పాటు చేశారు. రెండు పాఠశాలలను హ్యాపీ స్కూల్స్‌గా తీర్చిదిద్దారు. గతంలోనే పార్కు స్కూల్‌లో స్టేజీ నిర్మాణం చేపట్టారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కామినేని విజయ, వల్లూరిపల్లి శారద, చార్టడ్ అధ్యక్షులు జి.రాధ, సభ్యులు గీతాప్రియదర్శిని, కె.ఉషారాణి, కస్తూరి, పుష్ప, పద్మజ, లక్ష్మీ, శోభ, రజని పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న 'సాయి త్రిశక్తి నిలయం' పుస్తక స్టాల్

ప్రజాశక్తి - భవానీపురం

భవానీపురంలోని బొబ్బూరి గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌లో 'సాయి త్రిశక్తి నిలయం' ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంటున్నట్లు సంస్థ నిర్వాహకులు కోనాల అచ్చిరెడ్డి బుధవారం తెలిపారు. బెంగుళూరుకు చెందిన "హ్యాండ్‌లూమ్ హ్యాండిక్రాఫ్ట్ ఫన్ – ఫెయిర్ " సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచంలోని ఏడు వింతల నమూనాలతో, ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 10 గంటల వరకూ 60 రోజులపాటు నగరవాసులను కనువిందు కలిగించే రీతిలో ఎగ్జిబిషన్ ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్‌లో సుమారు 200 రకాల స్టాల్స్‌ను తీర్చిదిద్దిన నేపథ్యంలో భవానీపురం హెచ్.బీ.కాలనీకి చెందిన ప్రముఖ జ్యోతిష్య శాస్త్రవేత్త, సాయి త్రిశక్తి నిలయం వ్యవస్థాపకులు కోనాల అచ్చిరెడ్డి రచించిన వివిధ రకాల గ్రంథాలను 62వ నెంబర్ స్టాల్‌లో ప్రదర్శనగా ఉంచారు. ఈ సందర్భంగా అచ్చిరెడ్డి మాట్లాడుతూ నేడు ప్రతి ఒక్కరిలో పుస్తక పఠనం తగ్గిపోయిందని, ప్రతి ఒక్కరూ ఇంటర్‌నెట్, వాట్సాప్, ఫేస్‌బుక్‌లతో కంప్యూటర్‌ల ముందు గంటలకొద్దీ కూర్చుంటున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ మంచి పుస్తకాన్ని చదవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ స్టాల్‌ను సందర్శించి తమకు కావాల్సిన మంచి పుస్తకాలను కొనుగోలు చేసి విజ్ఞానాన్ని సముపార్జించాలని తెలిపారు.



ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన స్టాల్

మిగులు భూముల పంపిణీకి కృషి చేస్తున్నాం

రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి కామినేని

ప్రజాశక్తి-కైకలూరు

కొల్లేటిలంక గ్రామాల ప్రజల చిరకాల వాంఛ అయిన సర్కారు కాల్వపై పెద్దింటమ్మ వారధిని నిర్మించి తీరుతామని, తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మిగులు భూములు కొల్లేరు పేదలకు, సొసైటీలకు పంపిణీ చేసేందుకు కృషి చేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య ఆరోగ్య, వైద్య విద్యాశాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ స్పష్టంచేశారు. కైకలూరు మండలం చటాకాయలో బుధవారం జరిగిన జన్మభూమి–మా ఊరు గ్రామసభల్లో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. సాంస్కృతిక కార్యక్రమాలను, మహిళలు వేసిన ముగ్గులను ఆయన వీక్షించారు. అంతరం ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులతో జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పలువురికి చంద్రన్న సంక్రాంతి కానుకను, చంద్రన్న బీమా పత్రాలను మంత్రి కామినేని చేతుల మీదుగా అందించారు. అనంతరం సభలో మాట్లాడుతూ.. పేదలు సైతం సంతోషంగా పండుగ జరుపుకోవాలని, పండుగ నాడు వారు పస్తులుండకూడదన్న ఉద్దేశ్యంతో చంద్రన్న సంక్రాంతి కానుక అందజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో గడచిని మూడున్నరేళ్లలో వైద్య, ఆరోగ్యశాఖ పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో వసతులను మెరుగుపరిచామని, వినూత్న పథకాలను ప్రవేశపెట్టామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డయాలసిస్ చేయించుకుంటున్న వారికి ఫించన్లు ఇస్తున్నామని, ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనుల కోసం ప్రత్యేకంగా ఫీడర్ అంబులెన్స్‌ను ఏర్పాటుచేస్తున్నామన్నారు. గిరిజనులకు పౌష్టికాహారంతోపాటు మందులు కూడా అందజేస్తున్నామన్నారు. వీటితోపాటు చంద్రన్న సంచార చికిత్సలు, ముఖ్యమంత్రి పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య రక్ష, మహాప్రస్థానం, 35 ఏళ్లు నిండిన మహిళలకు ఉచిత రోగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏడు రోజులు ఏడురంగులతో కూడిన బెడ్స్ షీట్స్ మారుస్తున్నామన్నారు. రక్త సేకరణ వాహనాలు, ఇ–ఔషధి, అధునాతన అంబులెన్స్‌లను అందుబాటులోకి తీసుకువస్తున్నామని, 108, స్వస్థ విద్యావాహిన వంటి పథకాలు కొనసాగిస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలు నిర్వహిస్తున్న జనరిక్ మందుల షాపులకు సహకారం అందిస్తున్నామని, కైకలూరులో 50 పడకల ఆసుపత్రి శరవేగంగా నిర్మాణం జరుపుకుంటోందన్నారు. కలిదిండి మండలం కోరుకొల్లు, కైకలూరు మండలంలోని సీతనపల్లి, ముదినేపల్లి మండలం ముదినేపల్లిలో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు నూతన భవనాలు నిర్మిస్తున్నామన్నారు. కొల్లేటిలంక గ్రామాల ప్రజల చిరకాల వాంఛ సర్కారు కాల్వపై కొల్లేటి పెద్దింటమ్మ వారధి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. పెద్దింటి అమ్మవారి ఆలయ అభివృద్ధికి రూ.5 కోట్లు మంజూరు చేయించామన్నారు. కొల్లేరులో 7500 ఎకరాల మిగులు భూములను పేదలకు, సొసైటీలకు ఇప్పించేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. కైకలూరు మండలంలో రూ.28 కోట్ల ఫించన్లు ఇస్తున్నామని, రూ.10 కోట్ల స్వయం ఉపాధి రుణాలు ఇచ్చామని, రూ.80కోట్ల మేర డ్వాక్రా మహిళలకు లింకేజీ రుణాలు అందించామన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. చటాకాయలో రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని, ఇంటింటికి కుళాయి ఏర్పాటుచేస్తామని మంత్రి డా. కామినేని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన ఇరువురు విద్యార్ధులను మంత్రి కామినేని శ్రీనివాస్ అభినందించారు. కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, కైకలూరు ఎఎంసి చైర్మన్ సామర్ల శివకృష్ణ, వేంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ అడివి కృష్ణమోహన్, మాజీ జెడ్పీటీసీ ముదునూరి సీతారామరాజు, కైకలూరు, మండవల్లి ఎంపిపిలు బండి సత్యవతి, సాకా జసింత, కైకలూరు జెడ్పీటీసీ బొమ్మనబోయిన విజయలక్ష్మి, కైకలూరు, మండవల్లి మండల దేశం పార్టీ నాయకులు పెన్మెత్స త్రినాథరాజు, తలారి వెంటకస్వామి, దేశం నాయకులు పోలవరపు లక్ష్మీరాణి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ, బిజెపి, జనసేన పార్టీల నాయకులు పాల్గొన్నారు.

తక్షణ పరిష్కారానికే గ్రామసభలు : ఎంపిపి

ప్రజాశక్తి-ఉంగుటూరు(హనుమాన్‌జంక్షన్)

జన్మభూమి–మాఊరు గ్రామసభల్లో వచ్చిన సమస్యలు వీలైంత వరకు తక్షణం పరిష్కరించడానికే ముఖ్యమంత్రి గ్రామసభలు ఏర్పాటు చేసినట్లు బాపులపాడు ఎంపిపి తుమ్మల కోమలి అన్నారు. బాపులపాడు మండలం కాకులపాడు,దంటగుంట్ల,తిప్పనగుంట,చిరివాడ గ్రామాల్లో బుధవారం జన్మభూమి గ్రామసభలు జరిగాయి. ఈ సభల్లో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజా సమస్యలు గుర్తించి ప్రాధాన్యత క్రమంలో వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.ఆయా గ్రామాల్లో కొన్ని కొత్త రేషన్ కార్డులు,చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పి.సత్యనారాయణ,ఎంపిడివో ఆర్.కేశవరెడ్డి,తహశీల్దారు కె.గోపాలకృష్ణ,ఆయా గ్రామాల సర్పంచ్‌లు వెలగపూడి సరితకుమారి,కె.శ్రీనివాసరావు,కలపాల భీమయ్య,మండల లక్ష్మీ,ఎంపిటిసిలు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కోడి పందాలు వేస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-ఉంగుటూరు

గ్రామాల్లో ఎవరైనా కోడిపందాలు వేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఉంగుటూరు ఎస్సై ఎ.సుబ్రమణ్యం తెలిపారు.బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ కోడిపందాలు చట్టరీతా నేరం అన్నారు.మండల పరిధిలో ఎవరైనా చట్టాని విరుద్ధంగా పందాలు వేస్తే వారిపైకేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.కోడి పందాలు నిలిపడానికి ఎంపిడివో,తహశీల్దారు,మండల పశు వైద్యాధికారి,పోలీసులతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేశామన్నారు.ఈ బృందం మండలంలోని గ్రామాల్లో పర్యటించి కోడిపందాలు ఎవరైనా వేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటుందన్నారు.గతంలో కోడిపందాలు కేసుల్లో ఉన్న పాత నేరస్తులను,అనుమానితులను బైండోవర్ చేస్తున్నట్లు వివరించారు.

ఉషారామలో భారీ జాతీయ పతాకం ఏర్పాటు

ప్రజాశక్తి-ఉంగుటూరు


ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామ ఇంజనీరింగ్ కళాశాలో భారీ జాతీయ పతాకావిష్కరణకు ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ జీవిఎస్‌కెవి ప్రసాద్ తెలిపారు.సిఆర్‌డిఎ పరిధిలో ఇంత పెద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం ఇదే తొలిసారి.భవానీ ద్వీపంలో భారతదేశంలోనే ఎత్తైన స్థూపం ఏర్పాటు చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆశయాన్ని స్ఫూర్తిగా తీసుకుని కళాశాల చైర్మన్ సుంకర రామబ్రహ్మం ఈజెండాను స్థాపించాలనే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.కళాశాల ప్రాంగణంలో 100 అడుగుల ఎత్తైన స్థంభం ఏర్పాటు చేసి దానిపై 30 అడుగుల పొడవు,20 అడుగుల వెడల్పుతో జాతీయ పతాకాన్ని సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు.ఇది కళాశాల విద్యార్థుల్లోనే కాక జాతీయ రహదారిపై వెళ్ళే వాహనదారులు,ప్రయాణికుల్లో కూడా జాతీయ స్ఫూర్తిని నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ భారీ జాతీయ పతాకాన్ని కాకినాడ జెఎన్‌టియు వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ విఎస్ఎస్ కుమార్‌చే ఆవిష్కరించనున్నట్లు తెలిపారు.ఈనెల 5వ తేదీన శుక్రవారం ఉదయం గం.9.15లకు ఆవిష్కరణ జరుగుతుందన్నారు.అనంతరం కళాశాల జాతీయస్థాయిలో నిర్వహించే యువజనోత్సవం యువర్‌ఫెస్ట్–2018ని ఆయన లాంఛనంగా ప్రారంభిస్తారన్నారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర సిల్క్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛీఫ్ అడ్వయిజరీ డాక్టర్ పి.త్రిమూర్తి,ఐబిఎం కేరీర్ ఎడ్యుకేషన్ కంట్రీ చానల్ మేనేజర్ శీతల్ సోనీ ముఖ్యఅతిథిగాగ్రామసభల్లో పాల్గొంటారన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణా
గురువారం 4 జనవరి 2018

మూత్రపిండాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ

ఎముకలు విరగవచ్చు, కండరాలు క్షీణించవచ్చు. గ్రంథులు మెలితిరగవచ్చు. కానీ మూత్రపిండాలు చెడిపోతే ఎముకలు, కండరాలు, గ్రంథులు, చివరకు మెదడు కూడా పనిచేయదు. మన శరీరంలో మూత్రపిండాలు అతి ముఖ్యమైనవి. వీటి గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను సన్‌రైజ్ హాస్పటల్స్ మూత్రపిండ వైద్య నిపుణులు డాక్టర్ ఎం.వి.సాయికృష్ణ తెలిపారు. మనశరీరంలో ఒకజత మూత్రపిండాలు చిక్కుడు ఆకృతిలో, వెన్నుముకకు ఇరువైపులా ఒకొక్కటి చొప్పున అమరి ఉంటాయి. అవి మన శరీరంలో అనేక ముఖ్యమైన విధులను నిర్వర్తించే శక్తి వంతమైన రసాయనిక కర్మాగారాలు. ఇవి శరీరం నుండి వ్యర్థ పదార్థాలను, మాదక ద్రవ్యాలను తొలగించి, శరీరంలో ద్రవ పదార్థాల సమతౌల్యతను కాపాడి, రక్తపీడనాన్ని క్రమబద్ధీకరించి ఆరోగ్యవంతమైన గట్టి ఎముకల తయారీకి, ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి సహకరిస్తాయి.



నిరంతరం పని చేస్తాయి...

మూత్ర పిండాలు జీవితాంతం పని చేస్తాయి. రోజుకు 227 లీటర్ల ద్రవ పదార్థాన్ని వడపోసి దానిలో 2 నుండి 2.5 లీటర్లను మూత్రం రూపంలో శరీరం నుండి వెలుపలికి విసర్జించి, సుమారు 225 లీటర్ల మిగిలిన ద్రవ పదార్థాలను తిరిగి రక్తంలోకి పంపిస్తాయి. తద్వారా శరీరంలో ద్రవ పదార్థ సమతౌల్యాన్ని కాపాడతాయి.

సన్‌రైజ్‌లో అత్యాధునిక సేవలు



సన్‌రైజ్ హాస్పటల్‌లో అత్యాధునిక వైద్యసేవలను అందించనున్నట్లు మూత్రపిండాల వైద్య నిపుణులు డాక్టర్ ఎం.వి.సాయికృష్ణ తెలిపారు. కిడ్నీ మార్పిడి చికిత్సలు, కిడ్నీ ఫెయిల్యూర్ చికిత్సలు, రక్తపోటు (బిపి) వైద్యం, క్రానిక్ కిడ్నీ ఫెయిల్యూర్, బి.పెరిటోనియల్ డయాలసిస్, ఉబ్బు కామెర్లు, ఎ హిమోడయాలసిస్, యూరిన్ ఇన్‌ఫెక్షన్, కిడ్నీ ఇన్‌ఫెక్షన్, కిడ్నీలో రాళ్లకు వైద్యం అత్యాధునిక చికిత్సను అందించనున్నట్లు తెలిపారు. కిడ్నీ చెకప్‌కు సంబంధించి ప్రత్యేక ప్యాకేజీ కూడా ఉందని తెలిపారు.

ఆరోగ్య

లక్షణాలు ఇవి...

సాధారణంగా మూత్ర పిండ వ్యాధి రెండు మూత్ర పిండాలకూ సోకుతుంది. దీనిలో సాధారణంగా గుర్తించదగిన లక్షణాలు అధిక రక్తపోటు, మూత్రంలో రక్తం, ప్రోటీన్లను నష్టపోవడం, రక్తహీనత, ఆయాసం, ఎక్కువ పర్యాయాలు మూత్ర విసర్జన జరపడం. ముఖ్యంగా రాత్రి సమయాల్లో ఎక్కువగా మూత్ర విసర్జన ఉన్నా, మూత్ర విసర్జన కష్టంగా ఉండటం, మూత్ర విసర్జన సమయంలో నొప్పి ఉన్నా వెంటనే వైద్యులను సంప్రదించి తగిన విధంగా చికిత్సలు తీసుకోవాలి. ముఖ్యంగా చిన్న పిల్లల్లో కాళ్లు, చేతులు వాపులు, కళ్ల చుట్టూ ఉబ్బరం ఉంటే తగిన చికిత్స చేయాలి.

మూత్రపిండ వ్యాధులకు కారణాలు...

మూత్రపిండాలు దెబ్బ తినేందుకు కొన్ని సాధారణ కారణాలున్నాయి. మధుమేహ వ్యాధి, అధిక రక్తపోటు, హైపర్‌టెన్షన్, మూత్ర విసర్జక మార్గ వ్యాధులు, మూత్రకోశ వ్యాధులు, మూత్రపిండాలలో రాళ్లు, గ్లోమెరూలో నెఫ్రోసిస్ (మూత్ర పిండాల్లో మూత్రాన్ని వడపోసే సూక్ష్మ నిర్మాణాల వాపు), అనువంశికంగా సంక్రమించే మూత్రపిండ వ్యాధి, మాదక ద్రవ్యాలు, విష పదార్థాలు, మలేరియా ఉంటే, నొప్పి నివారణ మందులు, నాటు మందులు ఎక్కువగా వాడితే వెంటనే వైద్యులను సంప్రదించాలి.

ఎవరికి వచ్చే అవకాశం ఉంది...

మధుమేహం, అధిక రక్తపోటు ఉన్న వారికి, కటుంబంలో దీర్ఘకాలిక మూత్ర పిండ వ్యాధితో బాధపడుతున్న వారికి మూత్రపిండ వ్యాధి సోకే అవకాశం ఉంది. మూత్రపిండ వ్యాధిసోకే అవకాశం ఉన్నట్లనిపిస్తే వెంటనే వెళ్లి పరీక్షలు చేయించుకోవాల్సి వస్తుంది. నేడు వైద్య రంగంలో వచ్చిన మార్పులతో అత్యాధునికవైద్య సదుపాయాలతో మూత్ర పిండాల వ్యాధులను తగ్గించవచ్చు.

నమూనాలు అదిరాయి..

- సైన్స్ ఎగ్జిబిషన్‌లో అద్భుతాలు సృష్టించిన గీతమ్స్ విద్యార్థులు
- జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక
- ఉపాధ్యాయుల అభినందనలు

ప్రజాశక్తి - తిరువూరు

వచ్చే ఫిబ్రవరి 28న జరగనున్న సైన్స్‌డేను పురష్కరించుకొని విద్యాశాఖ ఆధ్వర్యంలో గతవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మండలస్థాయి సైన్స్ ఎగ్జిబీషన్ నిర్వహించారు. మండల, పట్టణంలోని వివిధ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో సొంతగా తయా రుచేసి ప్రదర్శించిన సైన్స్ నమూనాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. మనం ఉపయోగించి పారేసిన చెత్త, పద్దార్థాల వ్యర్థాలతో గ్యాస్, విద్యుత్, సేంద్రీయ ఎరువులు తయారుచేసుకునే సాంకేతికను తయా రు చేశారు. వాటిలో ముచ్చటగా కొన్ని



చెత్త, వ్యర్థాలతో బయోగ్యాస్, విద్యుత్, సేంద్రీయ ఎరువులు తయారుచేసే సాంకేతికను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

చెత్త, వ్యర్థాలతో..

ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం ప్రతినెలా గ్యాస్ ధరలను పెంచుతూ పేదవాడికి సైతం భారాలను మోపుతుంది. విషపూరితమైన మందులతో పండించినా పంట దిగుబడితగ్గి రైతులు నష్టపోతుండగా వాటిని తిన్న ప్రజలు నిత్యం అనారోగ్యానికి గురవుతున్నారు. వీటి నుండి బయటపడేందుకు తిరువూరు గీతమ్స్ స్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థులు

దేశ భవిష్యత్ తరగతి గదులలో రూపుదిద్దుకుంటుందని కోఠారి కమిషన్ నివేదికను అక్షరాల నిజంచేస్తున్నారు మన విద్యార్థులు. సైన్స్ ఫలాలు ధనవంతులకే కాదు, పేద, మధ్యతరగతి ప్రజలు కూడా విని యోగించుకోవచ్చునని తాము తయారుచేసి ప్రదర్శించిన వివిధ సాకేంతిక పరికరాలను కళ్లకు కట్టినట్లుగా చూపించడమే కాకుండా వాటిని ఎలా ఉపయోగించాలో కూడా వచ్చినవారందరికీ వివరించిన తీరు అమితంగా ఆకట్టుకుంది. విద్యార్థులు ఇదే ఒరవడిలో కొనసాగితే సైన్స్ వారసులుగా రాణిస్తారని చెప్పవచ్చు. విద్యార్థులలో సైన్స్ పరిజ్ఞానం ఇంత దాగివుందా అనేవిధంగా ప్రదర్శన చూపరులను ఆలోచింపచేసింది. సైన్స్‌పట్ల వారిలో గూడుకట్టుకున్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇటువంటి సైన్స్ ప్రదర్శనలు ఎంతగానో దహపడతాయని చెప్పడంలో ఎటువంటి సందేహంలేదు. అయితే వీరికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వెన్నుతట్టి ప్రోత్సహిస్తే వారిలోవున్న అంతర్గత శక్తులను బయటకు తీసుకొచ్చి అద్భుతాలు సృషించవచ్చు.

మల్లేల ఠాగూర్, బంటారం మణిదీప్తి, వాడపల్లి సృతి, గులోతు బాలజీలు చెత్త, వాడిపాడేసిన వ్యర్థాపదార్థాలతో గ్యాస్, సేంద్రీయ ఎరువులు, కరెంట్ ఎలా తయారు చేసుకోవాలో ఎగ్జిబీషన్‌లో ప్రదర్శించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఆవు పేడ, నెయ్యి, పెరుగు, పాలు, మూత్రాన్ని మిశ్రమంగా చేసుకొని కొన్ని రోజులు నిల్వవుంచాలి. అనంతరం ఆమిశ్రమంలో చెరుకురసం, అరటికాయల జ్యూస్, నీళ్ల కలిపి ద్రావణాన్ని తయారుచేసి పంటపై చల్లితే తక్కువ పెట్టుబడితో విషరహిత ఫలసాయాన్ని అధికంగా పొందవచ్చునని విద్యార్థులు పేర్కొన్నారు. ఈవిధానంతో భూసారం పెరుగుతుందని, రసాయనిక ఎరు వుల వాడకం ఉండదన్నారు. పండ్లు, కూరగాయాల తొక్కలను నుండి కరెంట్ తయారు చేయవచ్చునని చెప్పారు. తొక్కలను గాలి తగలని చీకటి ప్రదేశంలో 15 రోజుల పాటు బాగా కుళ్లపెడితే సుక్షజీవులు వస్తాయన్నారు. వీటి ద్వారా కరెంట్ వస్తుందని తెలిపారు. చెత్త నుండి బయోగ్యాస్‌ను తాయరు చేసు కోవచ్చునన్నారు. చెత్తను పోగుచేసి చీకటి ప్రదేశంలో కొన్నిరోజులు కుళ్లపెడితే బయోగ్యాస్ వస్తుందని చె ప్పారు. ఈపద్దతులను పాటించినట్లయితే ఉపయోగాలే కాకుండా పర్యావరణాన్ని కూడా కాపాడుకోవ చ్చునని విద్యార్థులు వెల్లడించారు.

ఇంటిలో చెత్తను క్లీనిగ్‌చేసే యంత్రాలను, గుండెకు రక్త ప్రసరణ జరిగే విధానాన్ని, క్యూర్ వాటర్ కో సం రూ.వేలకు వేలు హెచ్చించి కొనుగోలు చేయకుండా ఇంట్లో ఉన్న వస్తువులతో ప్యూర్‌వాటర్‌ను ఎలా తయారు చేసుకోవచ్చునో తిరువూరు విజన్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు ప్రదర్శించారు. ఇదే స్కూల్ విద్యార్థులు ఆర్గానిక్ వ్యవసాయంతో పంటలు సాగుచేస్తే రైతులకు, ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివ రించి రెండవ బహుమతిగా ఎంపికయ్యారు.



నీళ్లతో నడిపే జెసిబిని ప్రదర్శించిన తిరువూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థి

నీళ్లతో నడిపే జెసిబి

ఆయిల్ ధరలు విపరీతంగా పెరిగిపోతున్న ప్రస్తుత పరిస్థితులలో తిరువూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి మనోఉదయ్ నీటితో నడిపే జెసిబి నమూనా ప్రదర్శించి అందర్ని ఆశ్చర్యానికి గురిచేశాడు. 30 సెంటీ మీటర్లు గల రెండు అట్టముక్కలను, 10 సెంటీ మీటర్ల వెడల్పుగల మరొక అట్టను తీసుకొని జెసిబిని తచయారు చేశాడు. దానిని ఆపరేట్ చేసేందుకు మూడు ఇంజక్షన్లు చేసే మూడు చిరంజిలకు సెలూన్ కేబుల్స్‌ను అమర్చాడు. వాటిలో నీళ్లనింపి జెసిబి తో ఏఏ పనులు చేయవచ్చు ఆపనులన్నీ చేసి చూపించాడు.

స్ఫూర్తి

ఆకట్టుకుంటున్న పుస్తక ప్రదర్శన





'పిల్లల పెంపకం ఒక కళ' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

పిల్లల పెంపకం ఒక కళ అని, తల్లిదండ్రులు, పిల్లలపై తమ అభిప్రాయాలను రుద్దకుండా వారిని స్వేచ్ఛగా ఉండనివ్వాలని రాష్ట్ర యువజన, క్రీడల శాఖా మంత్రి కొల్లు రవీంధ్ర అన్నారు. విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో నగరంలోని స్వరాజ్య మైదాన్‌లో జరుగుతున్న పుస్తక మహోత్సవ్ ప్రాంగణంలోని సివి సాహిత్య వేదికపై 'పిల్లల పెంపకం ఒక కళ' అనే పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం సాయంత్రం జరిగింది. ఈ పుస్తకాన్ని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంధ్ర ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటిలో ఉండాల్సిన పుస్తకం పిల్లల పెంపకం ఒక కళ పుస్తకం అన్నారు. నేడు తల్లిదండ్రులు తమ ఇష్టాలను పిల్లలపై రుద్దకుండా చక్కగా వ్యవహరించాలన్నారు. తల్లిదండ్రులు, పిల్లల మధ్య స్నేహపూర్వకమైన వాతావరణం ఉండాలని పేర్కొన్నారు. ఈ పుస్తకాన్ని ప్రముఖ రచయిత యుండమూరి వీరేంధ్రనాథ్, ప్రముఖ పిల్లల మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఇండ్ల విశాల్‌లు సంయుక్తంగా కలిసి రచించారు. ఈ సందర్భంగా యుండమూరి వీరేంధ్రనాథ్ మాట్లాడుతూ తల్లిదండ్రులకు పిల్లల పెంపకంలో చాలా జాగ్రత్తలు వహించాలన్నారు. నిజంగా పిల్లల పెంపకం అనేది ఒక కళ అన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లలను అతి గారాబం చేయకూడదని పేర్కొన్నారు. చిన్నప్పుడు తనను అతి గారాబం చేశారని, ఆ కారణంగానే 6వ తరగతి, 7వ తరగతి తప్పినట్లు చెప్పారు. కాబట్టి తల్లిదండ్రులు పిల్లలను గారాబం చేయకుండా జాగ్రత్తగా పెంచాలన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి అధ్యక్షత వహించగా, డాక్టర్ విశాల్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

పుస్తక మహోత్సవ్‌లో నేడు ...

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో జరుగుతున్న 29వ పుస్తక మహోత్సవ్‌లో భాగంగా గురువారం నాల్గో రోజు పుస్తక ప్రియుల పాదయాత్ర జరగనుంది. ఈ కార్యక్రమం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్ నుండి స్వరాజ్య మైదాన్‌లోని పుస్తక మహోత్సవ్ వరకు జరుగుతుంది. పుస్తక ప్రియుల పాదయాత్రను సాంస్కృతిక, పర్యాటక శాఖా మంత్రి భూమా అఖిల ప్రియ జెండా ఊపి ప్రారంభించనున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ పాత్రికేయులు ఎస్.వెంకట నారాయణ పాల్గొంటారు.

- సాయంత్రం 6.30 గంటలకు పుస్తక మహోత్సవ్‌లోని సి.వి. సాహిత్య వేదికపై ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ బి.వి. పట్టాభిరామ్ టాక్‌షో ఉంటుంది.
- రాత్రి 8 గంటలకు పుస్తక మహోత్సవ్‌లోని సి.వి. సాహిత్య వేదికపై ' సోర్సెస్ ఆఫ్ హిస్టరీ తెలుగు ' పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో శాసన సభ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్, ముఖ్య అతిథిగా పాల్గొంటారు. వక్తలుగా వకుళాభరణం రామకృష్ణ, కె.రామచంద్రమూర్తి, కె.శ్రీనివాస్, డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డిలు పాల్గొంటారు.



'పిల్లల పెంపకం ఒక కళ' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి కొల్లు రవీంధ్ర



తెలుగు భాష చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న యార్లగడ్డ

తెలుగుభాష ఔనత్యాన్ని యువతకు తెలియజేయాలి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్

తెలుగులో మంచి మంచి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి తెలుగు భాష ఔన్నత్యాన్ని నేటి యువతరానికి తెలియ చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉండాలని తెలుగుభాషా చరిత్ర పుస్తకాన్ని రచించిన ఆంధ్రా విశ్వవిద్యాలయం ఆచార్యులు వెలమల సిమ్మన్న తెలిపారు. విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో స్వరాజ్యమైదాన్‌లో జరుగుతున్న 29వ పుస్తక మహోత్సవంలో బుధవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిమ్మన్న మాట్లాడుతూ 50 సంవత్సరాల కిందట తెలుగుభాషా చరిత్ర గురించి పుస్తకం వచ్చిందన్నారు. అప్పటి నుండి నేటి వరకు మరో పుస్తకం రాలేదన్నారు. తెలుగుభాషా చరిత్ర గురించి ఆధునిక పుస్తకం రావాలనే ఉద్దేశంతో తాను తెలుగుభాషా చరిత్ర పుస్తకానికి నాంది పలికినట్లు తెలిపారు. 32 సంవత్సరాలుగా కృషి చేస్తూ రోజుకు 16 గంటలు కష్టపడుతూ నిరంతరం పనిచేస్తూ ఏడు ప్రింటింగ్‌లు చేసి ఎనిమిదో ప్రింటింగ్‌కు పుస్తకం అందించినట్లు తెలిపారు. తాను రాసిన తెలుగు భాషా చరిత్ర పుస్తకం ప్రతి ఒక్కరికీ ఉపయోగపడే విధంగా ఉంటుందని తెలిపారు. పోటీ పరీక్షలకు హాజరయ్యే వారికి, ఉద్యోగార్థులకు, విద్యార్థులకు, యువతకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఈ పుస్తకాన్ని ఆంధ్రా విశ్వకళాపరిషత్తుకు అంకితమిస్తున్నట్లు తెలిపారు. పుస్తక రచనలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రా లయోలా కళాశాల రీడర్ డాక్టర్ గుమ్మా సాంబశివరావు మాట్లాడుతూ తెలుగుభాషకు సమగ్ర చరిత్రనందించాలనే ఉద్దేశంతో ఈ పుస్తకాన్ని సిమ్మన్న రాశారన్నారు. బదిరరాజు కృష్ణమూర్తి తొలిసారిగా రాసిన తెలుగుభాషా వికాసంలో కేవలం వ్యాసాలు మాత్రమే ఉన్నాయన్నారు. కాని సిమ్మన్న రాసిన తెలుగుభాషా చరిత్ర పుస్తకంలో తెలుగుభాషకు సంబంధించిన ఏ అంశము మిగలకుండా కూలంకుషంగా ఇచ్చారని పేర్కొన్నారు. కార్యక్రమంలో విశాలాంధ్ర విజ్ఞాన సమితి జనరల్ మేనేజర్ పుట్టా హరినాథరెడ్డి, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ సంపాదకులు గడ్డం కోటేశ్వరరావు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

నేడు కెనాన్ డ్రీమ్ లాబ్-500 ఆవిష్కరణ

ప్రజాశక్తి - సత్యనారాయణపురం

ఫొటోగ్రఫీ రంగంలో నేడు వస్తున్న సాంకేతిక పరిణామాలకు అనుగుణంగా నాణ్యమైన ఫోటోలను వినియోగదారులకు అందించే దిశగా తెలుగు రాష్ట్రాలలో ప్రప్రధమంగా కెనాన్ డ్రీమ్ లాబ్ -500ను ఆవిష్కరించనున్నట్లు ఆకృతి ప్రిన్‌టెక్స్ ఇండియా లిమిటెడ్ మానేజింగ్ డైరెక్టర్ పి.సాంబశివరావు తెలిపారు. గాంధీగనర్‌లోని ఆకృతి స్టూడియో ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లుకు సాంకేతిక పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఆధునిక టెక్నాలజీపై అవగాహన కలిగించేందుకు రెండు రోజుల పాటు వర్క్‌షాపును నిర్వహించనున్నట్లు చెప్పారు. వి.మధుసూధనరెడ్డి మాట్లాడుతూ రెండు రాష్ట్రాలలో ఆకృతి గత ఆరు సంవత్సరాలుగా తమ సేవలను ఫోటోగ్రఫీ రంగంలో సేవలను అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు ప్రధానంగా తమ ఈ నూతన పరిజ్ఞానాన్ని నేడు రాష్ట్ర మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు దేవినేని అవినాష్, కార్పోరేటర్ ముప్పా వెంకటేశ్వరరావు ప్రారంభిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో శివకుమార్ పాల్గొన్నారు.

ఉరుటూరులోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల నుంచి నిరంతరాయంగా వస్తున్న మురుగునీరు వల్ల తమ భూములు ఊసర క్షేత్రాలుగా మారాయని రైతులు బుధవారం ఉరుటూరులో సర్పంచ్ తుమ్మిడి ధనలక్ష్మి అధ్యక్షతన జరిగిన జన్మభూమి-మావూరు సభలో గగ్గోలు పెట్టారు.

మురుగునీటి సమస్య పట్టదా?

ఉరుటూరులో అధికారులపై రైతుల మండిపాటు

ప్రజాశక్తి - పామర్రు

ఉరుటూరులోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల నుంచి నిరంతరాయంగా వస్తున్న మురుగునీరు వల్ల తమ భూములు ఊసర క్షేత్రాలుగా మారాయని రైతులు బుధవారం ఉరుటూరులో సర్పంచ్ తుమ్మిడి ధనలక్ష్మి అధ్యక్షతన జరిగిన జన్మభూమి-మావూరు సభలో గగ్గోలు పెట్టారు. పామర్రు మండల రెడ్డి సంక్షేమ సంఘ అధ్యక్షులు మావులూరి సుభాకరరెడ్డి(కిరణ్‌రెడ్డి) ఆధ్వర్యంలో ఉరుటూరుకు చెందిన పలువురు రైతులు మురుగునీటి వల్ల రెండేళ్ళుగా వరి అపరాల పంటను తాము కోల్పోతున్నామని, 20 ఎకరాల్లో పంటలు పోయి ఎకరాకు రూ.లక్ష చొప్పున రెండేళ్ళుగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. 2016లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో తమ పొలాలు చౌడుతేలాయని ముగురునీటిని పొలాల మీదకు కాకుండా సమీపంలోని ఐనంపూడి డ్రెయిన్‌కు మళ్ళించి పంట నష్ట పోకుండా కాపాడమని దరఖాస్తు చేసినా నేటి వరకు సమస్యకు పరిష్కారం లభించలేదని స్పెషల్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం, తహశీల్దార్ పద్మకుమారి, ఇతర అధికారులను నిగ్గదీశారు. పాఠశాలలోని 450 మంది విద్యార్థులు ప్రతిరోజూ వాడుకునే 40వేల లీటర్ల వ్యర్థనీరు పక్కనే ఉన్న 20ఎకరాలను ముంచెత్తడంతో పంట నాశనమవ్వడమే గాక భూములు ఉప్పుతేలి ఊసర క్షేత్రాలుగా మారుతున్నాయని రైతులు గగ్గోలు పెట్టారు. సమస్యకు ఈ వేసవిలో సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని అధికారులు హామీ ఇచ్చి రైతులను చల్లబర్చారు.

మండవల్లి: కొల్లేరులో కొట్టివేసిన సొసైటీ చెరువులను తిరిగి ఇప్పించి ఆదుకునే బాధ్యత తీసుకుంటానని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖామంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని చింతపాడులో బుధవారం నిర్వహించిన 5వ విడత జన్మభూమి గ్రామ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో తాగేందుకు నీరులేక సుదూర ప్రాంతాల నుంచి కొనుగోలు చేసుకోవాల్సి వస్తోందని, డ్రెయినేజీ వ్యవస్థ లేదని గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాల్లో పనులు లేక ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్ళి జీవిస్తున్నారని అదే సమయంలో బంధువులు కాలం చేస్తే చివరి చూపు చూడటానికి తీవ్ర



నందివాడలో మాట్లాడుతున్న రావి వెంకటేశ్వరరావు

ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని ఆయనకు తెలిపారు. జిరాయితీ భూములను, సొసైటీలను తప్పక పంపిణీ చేసి ఆదుకుంటానని చెప్పారు. ఈఏడాది చివరిలో కొల్లేటికోట వంతెన నిర్మించి తీరుతామన్నారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, ఎంపిపి సాకా జెస్సింత, ప్రత్యేక అధికారి నాగలింగాచారి, ఎంపిడిఒ పూర్ణచంద్రరావు, తహశీల్దార్ పి.మధుసూధనరావు, సర్పంచ్ లక్ష్మీకుమారి, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పెదపారుపూడి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి కాజా విజయలక్ష్మి అన్నారు. మండలంలోని పాములపాడు, మహేశ్వరపురం గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. జెడ్‌పిటిసి మాట్లాడారు. సర్పంచ్‌లు చిగురుపాటి సమాదానం, కలుగు వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ బి.శ్రీనివాసరావు, ఎంఇఒ నిమ్మగడ్డ సింహాద్రి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ రోహిత్‌కుమార్, పిఆర్ఎఇ ఆర్.రాఘవులు, కృపావేణి, కార్యదర్శి ఎలిషారావు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

తోట్లవల్లూరు: మండలంలోని పెనమకూరు సర్పంచ్ సూరపనేని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో, కుమ్మమూరు సర్పంచ్ బేబి సరోజిని ఆధ్వర్యంలో, కనకవల్లి సర్పంచ్ మరీదు సీత ఆధ్వర్యంలో బుధవారం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. తహశీల్దార్ భద్రూ, ఎంపిడిఒ ఈశ్వరపద్మసుధ, ఎంపిపి కళ్ళం వెంకటేశ్వరరెడ్డి, ఉపాధిహామీ మండలి డైరెక్టర్ వీరంకి వెంకట గురుమూర్తిలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా పామర్రు ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన పాల్గొని మాట్లాడారు.


మాట్లాడుతున్న మంత్రి కామినేని శ్రీనివాసరావు

పమిడిముక్కల: విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు వెళ్ళాలని పమిడిముక్కల ఎంఇఒ కె.వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం హనుమంతపురం, వేల్పూరు, గురజాడ గ్రామాల్లో జన్మభూమి నిర్వహించారు. ఈసందర్భంగా మండల విద్యాశాఖాధికారి మాట్లాడారు. విద్యార్థులు బాగా చదువుకుని మంచి అలవాట్లు నేర్చుకోవాలని తెలిపారు. మండల తహశీల్దార్ రాజకుమారి మాట్లాడారు. బహిరంగ మలవిసర్జన లేని గ్రామాలుగా ఉండటానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారి పెంటోజిరావు మాట్లాడారు. టిడిపి మండల అధ్యక్షులు మైనేని వెంకట నరేంద్ర, మండల పరిషత్ అధ్యక్షురాలు మిరసనమెట్ల దుర్గమ్మ, మండల ఉపాధ్యక్షులు లింగమనేని రామారావు, పిహెచ్‌సి డాక్టర్ భవిత, విద్యుత్ శాఖ ఎఇ శ్రీనివాసరావు, హౌసింగ్ ఎఇ ప్రసాద్, ఇరిగేషన్ ఎఇ కరీమ్ అబ్దుల్, గురజాడ సర్పంచ్ రాజులపాటి వెంకటరమణ, హనుమంతపురం సర్పంచ్ పర్చూరి విజయరాణి, వేల్పూరి సర్పంచ్ సుభాష్‌చంద్రబోస్, అంగన్‌వాడీ ప్రాజెక్టు అధికారి అన్నపూర్ణాదేవి, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

కలిదిండి: మండలంలోని పడమటిపాలెం గ్రామ పంచాయతీ వద్ద బుధవారం జరిగిన జన్మభూమి-మావూరు కార్యక్రమంలో గ్రామస్తులు వీధిలైట్లు వెలగడం లేదని, డ్రైనేజి సమస్య పరిష్కరించాలని, మంచినీటి చెరువుల సమీపంలో తవ్వకం చేపట్టిన చేపల చెరువు నిలుపుదల చేయాలని అధికారులను కోరారు. ఎంపిపి బండి లక్ష్మి, జెడ్‌పిటిసి నున్నా రమాదేవి, ఎఎంసి చైర్మన్ వల్లభనేని శ్రీనివాసచౌదరి, ప్రత్యేక అధికారి అరుణకుమార్, సర్పంచ్ బందెల వరకుమార్, ఎంపిటిసి సూధాబత్తుల నరసింహారావు, నాయకులు చిట్టూరి రవీంద్ర, గుర్రాల శ్రీరామమూర్తి, తహశీల్దార్ వెన్నెల శ్రీను, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలను అతిక్రమించొద్దు

రవాణాశాఖ ఉపకమిషనర్ మీరా ప్రసాద్

ప్రజాశక్తి- పామర్రు

నిబంధనలను అతిక్రమించి ఆటోలను నడిపి తమ ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని రవాణాశాఖ ఉపకమిషనర్ మీరా ప్రసాద్ అన్నారు. బుధవారం అస్సిస్సి పాఠశాల ఆవరణలో ఆటోఓనర్లు, డ్రైవర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిబంధనలకు విరుద్ధంగా ఆటోలను నడపడం వల్ల అనేక మంది ప్రాణాలు పోయి ఎంతో మంది వికలాంగులై జీవితాంతం ఇతర కుటుంబ సభ్యులపై ఆధార పడాల్సి వస్తున్న విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. మైలవరంలో జరిగిన దుర్ఘటనలను గుర్తుచేసి పిల్లలతో వాహనాలు నడిపేవారు మరింత జాగరూపులై వ్యవహరించాలన్నారు. లేని పక్షంలో అభం, శుభం తెలియని పిల్లల జీవితాలు మొగ్గదశలోనే పోతున్నాయన్నారు. అతివేగం, ఓవర్‌లోడు అనర్థదాయకమన్నారు. పాఠశాల సమయం మించి పోతుందని కిక్కిరిసేలా పిల్లల్ని ఎక్కించుకుని అతివేగంగా నడపకూడదని, అది ప్రమాదాలకు దారి తీస్తోందని అన్నారు. అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. గుడివాడ ఆర్‌టిఒ సురేష్, ఎం.రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీతో ఉపయోగం

పామర్రు: ప్రతిరోజు వ్యాయామం చేయటం వల్ల క్రమేపీ అంగవైకల్యం దూరమవుతుందని ఫిజియోథెరపీ వైద్యులు కె.శ్యాంప్రసాద్ అన్నారు. స్థానిక భవిత కేంద్రంలో బుధవారం నిర్వహించిన ఫిజియోథెరఫీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తల్లిదండ్రులు ఇంటి వద్ద కూడా వ్యాయామం చేస్తే మంచి ఫలితం వస్తుందన్నారు. కార్యక్రమంలో ఐఇఆర్‌టి సిహెచ్ దుర్గా భవాని, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

పామర్రు: అన్నదాన కార్యక్రమానికి దాతలు అందిస్తున్న సేవలు మార్గదర్శకంగా నిల్చి వారి దానగుణాన్ని అలవర్చుతాయని విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు సంగం సుబ్బారెడ్డి అన్నారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల కార్యాలయం వద్ద కీ.శే.ఆరుమళ్ళ సీతారెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు, కోడలు రామకృష్ణారెడ్డి, శిరీష దంపతులు సౌజన్యంతో నిరుపేదలకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో జె.జనార్ధనరావు, వి.నాగస్వామి, ఎన్.నాగిరెడ్డి, సిహెచ్.సాంబశివరావు, గాంధీరెడ్డి, వైఎస్‌సి బోసు, సిహెచ్.వెంకటరత్నం, వి.నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు

పామర్రు: సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లల్లో సృజనాత్మకతను వెలికి తీయడానికి ఎంతగానో ఉపయోగపడతాయని పామర్రు నియోజక వర్గ ఫాస్టర్ల సంక్షేమ సంఘ అధ్యక్షులు రెవ.సాల్మన్ కొల్లాబత్తుల అన్నారు. స్థానిక చాట్లవానిపురంలోని విజన్ లైఫ్ సెంటరులో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బుధవారం వేడుకలు నిర్వహించారు. అందరూ సుఖ శాంతాలతో వర్ధిల్లాలని సాల్మన్ ఆకాంక్షించారు. చిన్న పిల్లలు ప్రదర్శించిన కార్యక్రమాలు శ్రోతలను అలరించాయి. వాటిలో విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. సౌపాటి బెనర్జీ, చాట్ల ప్రభుదాసు, చాట్ల ప్రభుదాసు, సుబ్బారావు, గుళ్లపల్లి సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

దేవాలయానికి వితరణ

పామర్రు: దేవాలయ అభివృద్ధికి దాతలు అందిస్తున్న సేవలు మరువలేనివని ఉండ్రపూడి-పోలవరం అడ్డరోడ్డు వద్ద శ్రీవీరాంజనేయ స్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్ వెన్నా కేశవరావు అన్నారు. దేవస్థానం వద్ద ఉన్న రేకుల షెడ్డు పైకప్పుకు మొవ్వ మండలం పెదపూడికి చెందిన పులి కోటేశ్వరరావు, సత్యవతి దంపతులు, వారి కుమారుడు డాక్టర్ చంద్రశేఖర్, రామకృష్ణలు రూ.90 వేల వితరణతో రేకులను అందజేసినట్లు కేశవరావు, కార్యనిర్వహణాధికారి ఎస్‌వి.సుబ్బారావులు తెలిపారు. షెడ్డుపై రేకుల అమరికను పూర్తిచేసి దాన్ని కేశవరావు ప్రారంభించారు. పాలక మండలి సభ్యులు ఈడే గంటేశ్వరరావు, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే సేవలు అజరామరం

ప్రజాశక్తి- పమిడిముక్కల

సావిత్రిబాయ్ ఫూలే జన్మదినం సందర్భంగా ఆమె సేవలను గుర్తు చేసుకోవాలని ఐద్వాతూర్పుకృష్ణా జిల్లా కమిటీ సభ్యులు వేణుకుమారి అన్నారు. మండలంలోని వీరంకిలాకు కళ్యాణమండపంలో బుధవారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఆమె కోరారు. ఉద్యోగ, ఉపాధి, కళా రంగాల్లో ఉండాలని ఆమె అన్నారు. ఆమె ఒక టీచర్‌గా పేదలకు విద్యను నేర్పిసమాజంలో ఎలా బతకాలో నేర్పారన్నారు. మహిళలు 498 సెక్షన్‌ను దుర్వినియోగం చేస్తున్నారని ఇటీవల వచ్చిన వార్తలను ఆమె ఖండించారు. మహిళలు 498పై అవగాహన కలిగి ఉండాలని, వరకట్న వేధింపులు, గృహహింస, లైంగిక వేధింపులు లేకుండా స్వేచ్ఛగా వారు ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఉష, విమలమ్మ, జానకీదేవి, తదితరులు పాల్గొన్నారు.

పెదపారు పూడి: మండలంలోని గుర్విందగుంట


మాట్లాడుతున్న ఐద్వా నాయకులు


సన్మానం చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు దాసరి రత్నరాజు సావిత్రీబాయ్‌ఫూలే చిత్రపటానికి నివాళులర్పించారు. గణితంలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం దళిత నాయకుడు దుంగ రాజకుమార్ మాట్లాడారు. దేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రీబాయ్‌ఫూలే అని అన్నారు. దేశంలోనే 20 పాఠశాలలను స్థాపించి ఉచితంగా విద్యనందించారన్నారు. దుంగా అంబేద్కర్, గంజి వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కలిదిండి: జాతీయ ఉపాధ్యాయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని గుర్వాయపాలెం ఎంపియుపి పాఠశాలలో సావిత్రీభాయ్‌ఫూలే చిత్రపటానికి బుధవారం నివాళులర్పించారు. మహిళా ఉపాధ్యాయులు ప్రసన్నకుమారి, సూర్యలక్ష్మీ, శివపార్వతి, సుధారాణి, పద్మలత, సుమిత, రత్నశ్రీ, ఉమాలక్ష్మీ, మాలతిని ఘనంగా సన్మానించారు. ఎంఇఒ కె.నరేష్‌కుమార్, ఎంపిపి బండి లక్ష్మి, జెడ్‌పిటిసి నున్నా రమాదేవి, వైస్ ఎంపిపి చెన్నంశెట్టి శ్రావణి, యుటిఎఫ్ నాయకులు నున్న ఆంజనేయులు, మత్తి శ్రీనివాస్, డిఇ.సాగర్‌బాబు, యుటిఎఫ్ నాయకులు భోగేశ్వరరావు, సురేష్, రామకృష్ణ, పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి-పామర్రు

ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా టిడిపి ప్రభుత్వం కృషి చేస్తుందని పామర్రు గ్రామ సర్పంచ్ దేవరకొండ రోహిణి అన్నారు. బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఆత్మగౌరవ దీక్షలో భాగంగా జన్మభూమిపైనా, వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమంపైనా డ్వాక్రా మహిళలు, అంగన్‌వాడీలు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, జన్మభూమి కమిటీ సభ్యులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. వైద్యాధికారిణి ఆర్ఎన్.జ్యోత్స్న సదస్సులో మాట్లాడారు. ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమం కోసం 26 రకాల పథకాలను అమలు చేస్తోందన్నారు. మాతా శిశు మరణాలను గణనీయంగా తగ్గించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. రక్తహీనత లేకుండా చేయాలన్న ఉద్దేశంతో ప్రతి గురువారం మాత్రలను పంపిణీ చేస్తున్నామన్నారు. వైస్ ఎంపిపి లాజరస్, ఎంపిటిసిలు చాట్ల పున్నమ్మ, గంగా భవాని, నోడల్ అధికారి ఎస్.పద్మజ, ఇస్మాయిల్, భావురపల్లి పద్మజ, కె.వరలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సమస్యలపై ఎమ్మెల్యే, ఎంపిపి వాగ్వాదం



సవాల్, ప్రతిసవాల్ చేసుకుంటున్న ఎమ్మెల్యే, ఎంపిపి



జి.కొండూరులో మాట్లాడుతున్న ఎంపిపి



రెడ్డిగూడెం మండలంలో మాట్లాడుతున్న నాయకులు

గంపలగూడెం : ఒక శాసనసభ్యుడుగా ఎన్నికై వివిధ రోగాలతో బాధపడుతున్న 31 మంది కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తుచేసినప్పటికి ఒక్కరికి కూడా మంజూరు చేయలేని దుస్థితి ఈప్రభుత్వంలో నెలకొందని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి ఆవేదన వ్యక్తంచేశారు. బుధవారం వినగడపలో జరిగిన జన్మభూమి గ్రామసభలో ఎంపిపికి, ఎమ్మెల్యేకి మధ్య సవాల్ ప్రతిసవాల్ నడిచాయి. దీనితో అధికా రులు విస్తుపో యారు. అరగంటసేపు ఇరుపార్టీల కార్యకర్తల మధ్య తీవ్ర వాదోపవాదనలు జరిగి ఎవరు ఏంమాట్లాడుతున్నారో ఆర్థంకాని పరిస్థితి నెలకొంది. ముందుగా ముఖ్యమంత్రి సందేశంతో ప్రారంభమైన గ్రామసభ ఎమ్మెల్యే వివిధ శాఖల అధికారులతో రివ్యూ నిర్వహించారు. అనంతరం ఎంపిపి కోటగిరి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామంలో పార్టీ లకతీతంగా అన్ని పార్టీల వారికి పెన్షన్లు, ఇళ్లు రేషన్‌కార్డులు మంజూరు చేశామని ఇవి నిజంకాదని ఎవ రైనా అంటారా అంటూ సవాల్‌చేశారు. ఎవరైనా కాదంటే చేతులు ఎత్తాలని కోరగా ఒక వ్యక్తి చెయ్యి ఎత్తి తాను 2014 నుండి నాలుగు జన్మభూములలో ఇంటి కోసం దరఖాస్తు చేశానని, అయినా మంజూరు కాలేదన్నారు. ఆయనతో ఎంపిపి వాదనకు దిగుతుండగా ఎమ్మెల్యే జోక్యం చేసుకొని ఎంపిపి గారు మీరంటే భయపడుతున్నారు, నేను సవాల్ చేస్తున్నా ఈమండలంలోను, నియోజకవర్గంలోను అర్హులైన అనేకమంది పేదవారికి పెన్షన్లు మంజూరు చేయడంలేదని, మీరు వినగడప గ్రామానికి ఎంపిపి కాదు, మండలానికని చెప్పారు. ఈమండలంలో చాటుమాటుగా వందల ట్రిప్పుల ఇసుక తరలించి వ్యాపారం చేస్తున్నవారి పేర్లు నాకు తెలుసునని, పేదవాడికి ఒకటి, రెండు ట్రిప్పుల ఇసుక తోలుకోవడానికి ఇబ్బం దులు పెడుతున్న అధికారులు వ్యాపారం చేసేవారికి ఒకే కూపన్‌పై 20, 30 ట్రిప్పుల ఇసుక తోలుకునే అవకాశం కల్పిస్తున్నారని, వారు ఇతర రాష్ట్రాలలోని ఫ్యాక్టరీలకు ఇసుక అమ్ముకొని డబ్బులు సంపాదిస్తు న్నారని విమర్శించారు. తాను కూడా క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చి ఎక్కడెక్కడ ఇసుక కప్పలున్నాయో, ఏఏ ట్రాక్టర్ అక్రమంగా ఇసుక తొలుతున్నాయో పట్టిస్తానన్నారు. ఈదశలో డిసిఎంఎస్ డైరెక్టర్ చెరుకూరి రాజేశ్వరరావు జోక్యం చేసుకొని అక్రమ ఇసుక తోలేవారి పేర్లు చెప్పాలని ఎమ్మెల్యేను కోరారు. వారిలో తమ పార్టీవారుంటే వెంటనే సస్పెండ్ చేస్తామని ప్రకటించారు. టిడిపి మండల అధ్యక్షులు రేగళ్ల వీరారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో దుష్టపాలన సాగుతుందని ఎమ్మెల్యే అనడంపై అభ్యం తరం వ్యక్తంచేశారు. తీవ్ర ఆగ్రహంతో ఈదశలో కార్యకర్తలు ఎమ్మె ల్యేతో వాదనకు దిగారు. తహశీల్దార్ షేక్ షకీరున్నీషాబేగం, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని సిపిఎం నేతల వినతిపత్రం

తిరువూరు : మండలంలోని వావిలాల గ్రామంలో బుధవారం జరిగిన జన్మభూమి, మాఊరు గ్రామసభలో సిపిఎం నాయకులు ప్రజాసమస్యలపై అధికారులకు వినతిపత్రం అందజేశారు. పది సంవత్సరాల క్రితం కొనుగోలు చేసిన భూములలో పేదలకు వెంటనే ఇళ్లపట్టాలు మంజూరు చేయాలని, దీనిలో రాజకీయ వివక్ష త చూపవద్దని సిపిఎం మండల కార్యదర్శి సాంబారు వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. వావిలాలతో పాటు శివారు గ్రామం రాజుగూడెంలో కూడా పేదలకు ఇళ్లపట్టాలు మంజూరుచేసి స్థలాలను లేఅవుట్ చేయాలని కోరారు. ఈరెండు గ్రామాలలో వ్యవసాయం చెరువుల కిందే ఆధారపడి సాగువుతుందని, ప్రస్తుతం ఒక్కచెరువులో కూడా చుక్కనీరులేనందున వాటిని సాగర్‌జలాలలో నింపా లని ఆయన అధికా రుల దృష్టికి తీసుకొచ్చారు. ఈకార్య క్రమంలో సిపిఎం నాయకులు రాజవరపు వెంకటేశ్వరరావు, దుగ్గిరాల వెంకటేశ్వరరావు, కోలా మురళీ పాల్గొన్నారు.

అలాగే జన్మభూమి, మాఊరు గ్రామసభలు మండలంలో వావిలాల, వామకుంట్ల, తిరువూరు నగర పంచాయతీ లోని 3, 4వ వార్డులలో బుధవారం జరిగాయి. వామకుంట్లలో సాగర్ జాలాలు విడుదల చేయించాలని ఎంపిటిసి సభ్యుడుతో పాటు పలువురు రైతులు అధికారులను కోరారు. ఈసందర్భంగా తిరువూరులో మాజీ ఎమ్మెల్యే స్వామిదాస్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి గురిం చి వివరించారు. గ్రామాలలో ఎంపిపి గద్దె వెంకటేశ్వరరావు, జడ్పిటిసి కిలారు విజయబిందు, తహశీల్దా ర్ విజయ కుమార్, ఎంపిడిఒ వెంకటరమణ, సూపరింటెండెంట్ వీరమాచినేని వరప్రసాద్, తిరువూ రులో నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ మరకాల కృష్ణకుమారి, వైస్‌ఛైర్మన్ సోమవరపు వెంకటనరసింహా రావు, ఎఎంసి మాజీ ఛైర్మన్ తాళ్లూరి రామారావు, నోడల్ అధికారి బి.వెంకటేశ్వరరావు, కమీషనర్ జి.రఘుకుమార్, ఎఈ సురేష్, కౌన్సిలర్లు గత్తం కస్తూరిబాయి, షేక్ హుస్సేన్ పాల్గొన్నారు. ఈసందర్భంగా కార్డు దారులకు సంక్రాంతి చంద్రన్న కానుకలు అందజేశారు

ఇటుక బట్టీలపై జడ్పిటిసి ఫిర్యాదు

జి.కొండూరు : ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా, ల్యాండ్ కనవర్షన్ లేకుండా 200 ఎకరాలలో ఇటుక బట్టీలు పెడి తే సంబంధిత అధికారులు తెలిసి కూడా పట్టించుకోకపోవడం దుర్గామని జడ్పిటిసి కాజా బ్రహ్మయ్య ఆగ్ర హం వ్యక్తంచేశారు. జన్మభూమి, మాఊరు కార్యక్రమంలో మండలంలోని కుంటముక్కల, గురాజుల పాలెం పంచాయతీ కార్యాలయాలలో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. కుంటముక్కల సభలో జడ్పి టిసి మాట్లాడుతూ ఇటుక బట్టీలవల్ల ఈపంచాయతీకి రూ.రెండు కోట్ల ఆదాయం రావల్సివుండగా కేవ లం రూ. 25 లక్షలు మాత్రమే ఇచ్చి సరిపెడుతున్నారని ఆరోపించారు. పొలాల్లో వరి దుబ్బులు కాలపెడి తే నేరమని చెబుతున్న ప్రభుత్వం వందల సంఖ్యలో ఇటుక బట్టీలు కాలుతుంటే కాలుష్యం రాదా అని ప్రశ్నించారు. దీనివల్ల భూసారం దెబ్బతినదా అని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తిరుపతిరావు, ఎంపిడిఒ లక్ష్మీకుమారి, తహశీ ల్దార్ సుధారాణి, నీటిసంఘం అధ్య క్షులు ఎస్.శ్రీహరి, ఎంపిటిసి ఎన్.రామారావు, సర్పంచ్ వై.భారతి, నాయకులు వెంకటనరసింహారావు, కె.నాగే శ్వరరావు, ఎస్ఐ రామకృష్ణ, ఎంఇఒ శేఖరరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి :జేసీ

మైలవరం : ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ విజయ్‌కృష్ణన్ పేర్కొన్నారు. మండలం లోని గణపవరం గ్రామపంచాయతీ కార్యాలయంలో జన్మభూమి గ్రామసభ జరిగింది. ఈసందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రభుత్వం అనేక సంక్షేమపథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. కొంతమంది రైతులు రుణమాఫీ జరగలేదని జెసికి మొరపెట్టు కున్నారు. దీనితో రుమాఫీ కానివారిని గుర్తించి పరిష్కరించాలని ఆమె అధికారులకు సూచించారు. ఈ సభలో ఎంపిపి బి.లక్ష్మీ, జడ్పిటిసి డి.రా ము, సర్పంచ్, తహశీల్దార్ శివయ్య, సిడిపిఓ లలితకుమారి, టిడిపి మండ ల అధ్యక్షులు తాతా పోతు రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు.

రెడ్డిగూడెం : మండలంలోని రుద్రవరంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందాలన్నదే చంద్రబాబు ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తోటకూర నారాయణరావు, ఎంపిడిఒ బివి.రామకృష్ణానాయక్, సర్పంచ్ జరబల జమలయ్య, గ్రామ తెలుగుదేశం అధ్యక్షులు మాదాల సాంబశివరావు పాల్గొన్నారు.

చాట్రాయి: ఇళ్లస్థలాలు కొని 13 ఏళ్లు దాటినా పేదలకు పంచి ఇవ్వడం లేదని సిపిఎం చాట్రాయి మండల కార్యదర్శి కొమ్ము ఆనంద్ అన్నారు. బుధవారం మండలంలోని చనుబండ గ్రామంలో జన్మభూమి గ్రామ సభ నూజివీడు నియోజకవర్గ ప్రత్యేక ఐఎఎస్ అధికారి శారదాదేవి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కొమ్ము ఆనంద్ మాట్లాడుతూ 2004 రాజశేఖరరెడ్డి ప్రభుత్వంలో గ్రామంలో కొత్త హరిజనవాడ సమీపంలో రెండెకరాల భూమి కొనుగోలు చేసి లేఅవుట్ చేయకుండా నేటి వరకు భూమిని నిరుపయోగంగా ఉంచారని ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలు నానా బాధలు పడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా శారదాదేవి... తహశీల్దారును పరిశీలించి లేఅవుట్ చేయించాలని ఆదేశించారు. తెలుగుదేశం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి స్థాయిలో జరగకుండానే పూర్తిగా నిర్మించినట్లు బిల్లులు ఇచ్చారని, నిర్మాణం పూర్తి కాకుండా బిల్లులు ఇవ్వడం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. దీనిపై విచారణ జరిపించాలని కోరారు. ఆమె సానుకూలంగా స్పందించారు. చాట్రాయి తహశీల్దారు జి.బాలకృష్ణారెడ్డి, చనుబండ పంచాయతీ సర్పంచ్ మోరంపూడి అనసూయ, మండల జన్మభూమి కమిటీ సభ్యులు మందపాటి బసవారెడ్డి, చనుబండ గ్రామ జన్మభూమి కమిటీ సభ్యులు కొత్తగుండ్ల విశ్వనాధ్, టిడిపి మండల ప్రచార కార్యదర్శి నక్కా రాము, మాజీ ఎంపిపి కందుల కృష్ణ, చిత్తపూరు సర్పంచ్ కె.రాందాసు, మండల ప్రత్యేకాధికారి వి.ప్రసా దరావు, ఎంపిడిఒ వెంకటరమణ, ఉపాధి హామీ ఎపిఒ మున్నీ, పిఆర్‌ఎఇ కృష్ణ, హౌసింగ్ ఎఇ భిక్షం, ఎఒ పాల్గొన్నారు.

విస్సన్నపేట: జన్మభూమి కార్యక్రమం మండలం లోని కొండపర్వ, చంద్రుపట్ల గ్రామాల్లో నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు పాల్గొని 2016 నుండి 2017 వరకు జరిగిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. గ్రామ అధ్యక్షులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఆర్‌డిఒ, డిఎస్పీ

సభలకు ఆటంకం కల్గిస్తే కఠిన చర్యలు : ఆర్‌డిఒ

నూజివీడు: డివిజన్‌లో జరుగుతున్న జన్మభూమి కార్యక్రమానికి ఆటంకం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నూజివీడు ఆర్‌డిఒ చెరుకూరి రంగయ్య తెలిపారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జన్మభూమి మా ఊరు కార్యక్రమం ప్రభుత్వ కార్యక్రమమని దానిని నిర్వహించే టపుడు ఆటంకం కలిగించడం చట్టరీత్యా నేరమన్నారు. అవసరమైతే ఆటంకం కలిగించిన వారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయడం జరుగుతుందన్నారు. పక్కకు వెళ్లి నిరసన కార్యక్రమం చేసుకోవచ్చని కానీ సభ నిర్వహణకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటా మన్నారు. నూజివీడు మండలం, పట్టణంలో నూతనంగా 629 రేషన్ కార్డులు మంజూరయ్యాయన్నారు. వీటిని ఈ నెల 4వ తేదీ నుండి జన్మభూమి కార్యక్రమంలో లబ్దిదారులకు అందజేస్తామ న్నారు. గతేడాది నూజివీడు పట్టణం, మండలంలో కలిపి 1720 మందికి రేషన్ కార్డులు అందించాల్సి ఉండగా వీటిలో 1208 గ్రామీణ ప్రాంతాల్లోను, 512 మంది పట్టణ ప్రాంతాలకు చెందిన వారికి మీ సేవా కేంద్రాలకు వెళ్లి తగిన ఫీజు చెల్లించి నమోదు చేసుకుంటే ఇవ్వడం జరుగుతుం దన్నారు. గత జన్మభూమిలో నూజివీడు పట్టణంలో 554 మందికి నూజివీడు మండలంలో 394 మందికి కలిపి 948 మందికి రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ నెల 11వ తేదీన జన్మభూమి మా ఊరు ఆఖరు రోజున పలు పథకాల లబ్దిదారులకు ఆయా మండల కేంద్రాల్లో పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఇక నుండి ప్రభుత్వ పథకం ద్వారా లబ్ది పొందాలంటే తప్పనిసరిగా ప్రజా సాధికార సర్వేలో నమోదై ఉంటేనే ఇస్తామన్నారు. డిఎస్పీ వల్లూరి శ్రీనివాసరావు, ఎఎస్ఒ ప్రసాద్, సిఐ మేదర రామ్ కుమార్, పట్టణ రూరల్ ఎస్ఐలు రంజిత్ కుమార్, చిరంజీవులు పాల్గొన్నారు.

పోలవరం పాదయాత్ర వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

మైలవరం : పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను కేంద్రప్రభుత్వమే పూర్తిచేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ధనేకుల మురళీమోహన్ పేర్కొన్నారు. స్థానిక ఆపార్టీ కార్యాలయంలో బుధవారం పార్టీ మండల కన్వీన ర్ బొర్రా కిరణ్‌తో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆం ధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆర్థికభారం లేకుండా కేంద్రప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును పూర్తినాణ్యతా ప్రమా ణాలతో పూర్తిచేయాలని డిమాండ్ చేస్తూ. ఈనెల 7, 8 తేదీలలో తూర్పుగోదావరి జిల్లా, ధవళేశ్వరం నుండి పోలవరం వరకు మహాపాదయాత్ర చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా పాద యాత్ర వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు కఠారి ఉమా మహేశ్వరరావు, సీతయ్య, విష్ణు, జేసుదాసు, పి.తిరు పతిరావు, వీరంకి శ్రీధర్, పిట్టల నాగేశ్వరరావు, ఎం.శివాం జనేయులు, కె.రాంబాబు, అన్నవరపు దుర్గారావు, రవి కిరణ్, గోపాలస్వామి, శీలం రామకృష్ణ, సుధాకర్, రాము, పి.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నూజివీడులో సిపిఎం నిరసన



హాజరైన విద్యార్థులు

ప్రజాశక్తి-నూజివీడు

నూజివీడు పట్టణంలో జన్మభూమి పూర్తిగా అసంపూర్ణంగా నడుస్తుందని పట్టణ ప్రజలు విమర్శిస్తున్నారు. రెండవ రోజు స్థానిక గాంధీపార్కు, గంగానమ్మగుడి, నాల్గవ వార్డులో జరిగిన జన్మభూమి కార్య క్రమం ప్రజలు రాక వెలవెలబోయింది. గాంధీపార్కులో పాఠశాల విద్యార్థులను తీసుకువచ్చి కూర్చోబెట్టగా నాల్గవ వార్డులో సిబ్బంది తప్పా ప్రజలు ఎవరూ రాలేదు. ఇదిలా ఉంటే గత జన్మభూమిలో అందించిన అర్జీలు ఒక్కటి కూడా సమస్యలు పరిష్కారం కాలేదని దీనికి అధికారులు సమాధానం చెప్పాలని సిపిఎం పట్టణ కార్యదర్శి జి.రాజు,


వెలవెలబోయిన సభలు

వైఎస్‌ఆర్‌సిపి పట్టణ అధ్యక్షులు పగడాల సత్యనారాయణ జన్మభూమి ముందు భైఠాయించారు. అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసినా ఏం చెప్పాలో తెలియక ముఖ్యమంత్రి పంపిన సందేశాన్ని చదివి వినిపించి అధికారులు వెళ్లిపోయారు.



ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

ప్రచార ఆర్భాటానికే గ్రామసభలు పరిమితం



జన్మభూమిలో సమస్యలను వివరిస్తున్న మధు

ప్రజాశక్తి - చల్లపల్లి

ప్రచార ఆర్భాటం తప్ప జన్మభూమి కార్యక్రమం వల్ల ప్రజలకు ఒరిగేదేమీ కనబడటం లేదని సిపిఎం చల్లపల్లి మండల కార్యదర్శి యద్దనపూడి మధు పేర్కొన్నారు. బుధవారం నడకుదురులో జరిగిన జన్మభూమి కార్యక్ర మంలో ఆయన పలు సమస్యలపై ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్‌కు అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చల్లపల్లి-నడకుదురు రహదారి సింగిల్ రహదారి కావడంతో నిత్యం ఇసుక ట్రాక్టర్లు, చెరకు బండ్లు తిరగటంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఈ రహదారిపై నుంచే అవనిగడ్డ ఆర్‌టిసి డిపో విజయ వాడకు కరకట్టమీదుగా బస్సులు నడుపుతుందని, ఇంత రద్దీగా ఉన్నా కనీసం అధికారులు రహదారిని అభివృద్ధి చేయటం లేదని బుద్ధప్రసాద్‌కు వివరించారు. గ్రామంలో అనేక మందికి పింఛన్లు, రేషన్‌కార్డులు లేవని దీనిపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన బుద్ధప్రసాద్ మాట్లాడుతూ చల్లపల్లి- నడకుదురు రహదారి అభివృద్ధికి నిధులు మంజూరు య్యాయని, త్వరలో టెండర్లు పిలిచి పనులు నిర్వహిస్తామన్నారు.

ప్రజాశక్తి - చల్లపల్లి

పేదల అభివృద్ధే టిడిపి లక్ష్యమని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకోవాలని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. మండల పరిధిలోని నడకుదురు గ్రామంలో బుధవారం జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం రూ.16వేల కోట్లు లోటు బడ్జెట్‌లో ఉన్నా ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ వారిని ఆదుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడన్నారు. దివిసీమ ప్రాంతం సన్న, చిన్న కారు రైతుల వ్యవసాయ ఆధారిత ప్రాంతమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్‌టిఆర్ గృహనిర్మాణ పథకం కింద గృహాలు నిర్మించేందుకు నిధులు మంజూరుచేస్తున్నామన్నారు. తొలుత ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పురిటిగడ్డ పిహెచ్‌సి వైద్యాధికారిణి కె.వి.పద్మావతి రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం రేషన్‌కార్డులు, పింఛన్లు, గృహనిర్మాణాలు, వివిధ సమస్యలపై ప్రజలు అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి పి.సురేష్, ఎంపిపి యార్లగడ్డ సోమశేఖరప్రసాద్ (లంకబాబు), జడ్‌పిటిసి సభ్యురాలు పి.కృష్ణకుమారి, సర్పంచ్ పుట్టి వీరాస్వామి, ఎంపిడిఒ పి.వెంకటేశ్వరరావు, తహశీల్దార్ బి.బిక్షారావు, ఎంఇఒ మురళీకృష్ణ, వివిధ శాఖల మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న బుద్ధప్రసాద్

జన్మభూమిని విజయవంతం చేయాలి

మచిలీపట్నం : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన్మభూమిని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ కోరారు. పట్టణంలోని 5,6 వార్డుల్లో జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. కమిషనర్ ఎం.జస్వంతరావు, వైస్‌చైర్మన్ పంచపర్వాల కాశీవిశ్వనాథ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ల జగన్నాథరావు, అసిస్టెంట్ కమిషనర్ కె.చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

వ్యవస్థాపక దక్షతపై శిక్షణ ముగింపు

ప్రజాశక్తి - మచిలీపట్నం

స్థానిక పట్టాభి గ్రామీణాభివృద్ధి సంస్థలో బిసి, కాపు, ఎస్‌సి, మైనారిటి కార్పొరేషన్ లబ్ధిదారులకు వ్యవస్థాపక దక్షతపై శిక్షణా ముగింపు కార్యక్రమం బుధవారం జరిగింది. ఇండియన్ బ్యాంకు మేనేజర్ టి.రాధాకృష్ణ, ఎస్.ఎన్.గొల్లపాలెం సర్పంచ్ మట్టా మోహనాంచారయ్య సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ శిక్షణ తీసుకున్నవారు స్వయం సంవృద్ధి సాధించడానికి యూనిట్లు నెలకొల్పాలని కోరారు. ఇండియన్ బ్యాంకు మేనేజర్ రాధాకృష్ణ మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకున్నవారు సకాలంలో చెల్లించి మరికొంతమంది నిరుద్యోగులకు రుణం ఇచ్చే విధంగా సహకరించాలన్నారు. ఈ సందర్భంగా 45 మందికి సర్టిఫికెట్లు అందజేశారు.

పరిశోధనపై నేడు వైవా కార్యక్రమం

ప్రజాశక్తి - మచిలీపట్నం

కృష్ణా విశ్వవిద్యాలయం జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగం తొలిసారిగా పిహెచ్‌డి పరిశోధకుడి వైవాను గురువారం నిర్వహిస్తున్నట్లు పిఆర్‌ఒ సి.ఎం.వినయకుమార్ తెలిపారు. భారతీయ సినిమాపై గ్లోబలైజేషన్ ప్రభావం, ఎంపిక చేసిన తెలుగు సినిమాలపై అధ్యయనం అనే అంశంపై పరిశోధన పూర్తిచేసిన జె.జనార్ధన్ తన పరిశోధన విషయాలను నిపుణుల సమక్షంలో చర్చించనున్నారని తెలిపారు. ఉదయం 10 గంటలకు యూనివర్శిటీ క్యాంపస్‌లో జరిగే ఈ సమావేశానికి విషయ నిపుణులుగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం మాజీ సంచాలకులు ఆచార్య వి.సత్యరెడ్డి, కృష్ణా విశ్వవిద్యాలయం జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగం బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ ఆచార్య డి.వి.ఆర్.మూర్తి హాజరుకానున్నారన్నారు. యూనివర్శిటీ ప్రిన్సిపాల్ సుందరకృష్ణ, జర్నలిజం విభాగాధిపతి విజయలక్ష్మీ, జ్యోతిర్మయి, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.



సీమంతాలు నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజల వద్దకే అధికారులు : ఎంపిపి

ప్రజాశక్తి - మచిలీపట్నం రూరల్

ప్రజల వద్దకే అధికారులను చేరువ చేసి సమస్యలు పరిష్కరించేందుకే జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిపి కాగిత వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం బందరు మండలంలోని కె.పి.టి.పాలెం, వాడపాలెం, తుమ్మలచెరువు, నెలకుర్రు గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కె.పి.టి.పాలెంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపిపి మాట్లాడుతూ మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపి కొనకళ్ల నారాయణరావు సహకారంతో బందరు మండలాన్ని ఆదర్శమండలంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నామన్నారు. తుమ్మలచెరువు గ్రామంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తలారి రామవెంకటలక్ష్మీ ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలకు సీమంత కార్యక్రమాన్ని నిర్వహించి అన్నప్రాసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి లంకె నారాయణప్రసాద్, సర్పంచ్‌లు కొక్కిలిగడ్డ వెంకటేశ్వరమ్మ, కాంట్ర భాస్కరరావు, చిలంకుర్తి లక్ష్మీనాంచారమ్మ, ఎంపిడిఒ జి.వి.సూర్యనారాయణ, తహశీల్దార్ బి.నారదముని, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

పారిశుధ్యం మెరుగుదలకు సహకరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి

ప్రజాశక్తి - అవనిగడ్డ

పారిశుధ్యం మెరుగుదలకు కృషిచేస్తామని ఎంపిపి బండే నాగవెంకటకనకదుర్గ పేర్కొన్నారు. మండల పరిధిలోని దక్షిణచిరువోలులంక గ్రామంలో బుధవారం జన్మభూమి-మన ఊరు కార్యక్రమం నిర్వహించారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకునేవిదంగా ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. పారిశుధ్య నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై స్వచ్ఛ పంచాయతీగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. రెవెన్యూకు సంబంధించిన 15, గృహ నిర్మాణానికి 4, పింఛన్లకు 4, మరుగుదొడ్లకు 1, రక్షిత మంచినీటికి సంబంధించి ఒక అర్జీ అందినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యశిబిరం, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి టి.మోహనరావు, జడ్‌పిటిసి కొల్లూరు వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ సనకా రాంబాబు, ఎంపిడిఒ సునీతాశర్మ, తహశీల్దార్ బి.ఆశయ్య, ఎంపిటిసి సభ్యులు బడే రమాదేవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

1149వ రోజుకు స్వచ్ఛ చల్లపల్లి

ప్రజాశక్తి - చల్లపల్లి

స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమం బుధవారానికి 1149వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా బుధవారం స్వచ్ఛ కార్యకర్తలు శివరామపురం రోడ్డులోని ఇరువైపులా పిచ్చిమొక్కలు, చెత్త తొలగించి శుభ్రంచేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ చల్లపల్లి రథసారథులు డాక్టర్ డి.ఆర్.కె.ప్రసాద్, డాక్టర్.టి.పద్మావతి, సిపిఎం చల్లపల్లి మండల కార్యదర్శి యద్దనపూడి మధు, 40మంది స్వచ్ఛ కార్యకర్తలు పాల్గొన్నారు.

తిప్పపాలెంలో ఎన్‌ఎస్‌ఎస్ క్యాంపు

ప్రజాశక్తి - అవనిగడ్డ

అవనిగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు 50 మందితో పట్టణ పరిధిలోని తిప్పపాలెం గ్రామంలో ఎన్‌ఎస్‌ఎస్ క్యాంపు ఏర్పాటుచేశారు. ఈ శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.నాగమునీశ్వరరావు ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు గ్రామంలోని రహదారులను పరిశుభ్రపర్చగా బాలికలు ఇంటింటికి వెళ్ళి వ్యక్తిగత మరుగుదొడ్లపై సర్వే నిర్వహించారు. ఎంపిటిసి మద్దాల ఇందిర విద్యార్థులతో కలిసి సేవాకార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.ఎల్.ఎన్.ప్రసాద్, కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె.నాగరాజు, కామర్స్ లెక్చరర్ ఐ.రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల అభివృద్ధికి ప్రాధాన్యత : మండలి

ప్రజాశక్తి - అవనిగడ్డ

గిరిజనులను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం బుద్ధప్రసాద్ క్యాంపు కార్యాలయంలో గిరిజన హక్కుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన హక్కుల సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కందుల పవన్, కార్యదర్శి కుంభా లక్ష్మయ్య, జిల్లా అధ్యక్షులు దేవరకొండ వసంత్, చల్లపల్లి సర్పంచ్ కట్టా పద్మావతి, ఆ సంఘం నాయకులు కందుల రాధాకృష్ణ, కందుల ఆదిశేషు, వర్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

ఆలయాల్లో పూజలు

అవనిగడ్డ : వైసిపి అధ్యక్షులు వై.ఎస్.జగన్మోహనరెడ్డి 50రోజుల పాదయాత్రలో 700 కిలోమీటర్లు నడిచి పాదయాత్రను దిగ్విజయంగా కొనసాగిస్తున్నందుకు ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త సింహాద్రి రమేష్‌బాబు ఆధ్వర్యంలో శివాలయం, విష్ణాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భవిష్యత్‌లో కూడా పాదయాత్ర నిరాటకంగా కొనసాగాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివాలయంలో 25 కొబ్బరికాయలు, విష్ణాలయంలో 25 కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి కడవకొల్లు నరసింహారావు, మండల పార్టీ అధ్యక్షులు రేపల్లె శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ నలకుర్తి పుష్పరాజు, పార్టీ నియోజకవర్గ అధికారప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల యూత్ కన్వీనర్ చింతలపూడి బాలు, మండల ట్రేడ్‌యూనియన్ నాయకులు గార్లపాటి గోపి, వి.కొత్తపాలెం పిఎసిఎస్ అధ్యక్షులు రేపల్లె పిచ్చేశ్వరరావు, పార్టీ నాయకులు సింహాద్రి పవన్, చింతలపూడి లక్ష్మీనారాయ(లచ్చి), గరికపాటి వెంకటకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

గుల్లలమోదలో అధికారులను నిలదీసిన ప్రజలు

ప్రజాశక్తి - నాగాయలంక

గుల్లలమోదలోని గ్రామస్తులు తరతరాలుగా భూముల్లో వ్యవసాయం చేసుకుంటున్నామని, కానీ రాకెట్‌కేంద్రం నిర్మాణంకోసం తమ భూములు ఇచ్చి వ్యవసాయం చేసుకోవద్దంటున్నారంటూ గ్రామస్తులు అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా గతంలో ప్రభుత్వం ఎకరానికి ఇంత ఇస్తుందని చెప్పి వ్యవసాయ కార్యక్రమాలు నిలిపివేశారుగాని, నేటి వరకు ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఆర్థికసాయం అందించలేదని ప్రత్యేక అధికారి ఉమామహేశ్వరరావుకు వివరించారు. ప్రభుత్వం మిస్సైల్ కేంద్రానికి సంబంధించి పనులు చేపట్టేంత వరకైనా తాము ఆ భూముల్లో వ్యవసాయానికి అనుమతులు ఇవ్వాలని కోరారు. సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు బొంతు నాంచారయ్య, చింతా పాపారావు, తమ్ము నారాయణ, నాయుడు కృపారావు, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని గుల్లలమోద, పెదకమ్మవారిపాలెం, ఏటిమొగ గ్రామ పంచాయతీల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించారు. ప్రజల నుంచి సమస్యలపై అర్జీల రూపంలో స్వీకరించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఉమామహేశ్వరరావు, మండల ప్రత్యేక అధికారి ఆర్.విజయకుమార్, ఎంపిపి సజ్జా గోపాలకృష్ణ, జడ్‌పిటిసి కన్నా నాగరాజు, తహశీల్దార్ ఎం.నరసింహారావు, ఎంపిడిఒ ప్రసాద్, గ్రామ సర్పంచులు నాగిడి దామేశ్వరమ్మ, ఈగ నరసమ్మ, సైకం అర్జునరావుతోపాటు అన్ని శాఖల మండలస్థాయి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సారథి ఇంజనీరింగ్ విద్యార్థులకు ఎల్ఎల్ఆర్

నూజివీడు: శ్రీసారథి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు నూజివీడు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వై.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం ఎల్ఎల్ఆర్‌లు అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ ఈ.మీరాప్రసాద్ సూచనల మేరకు కళాశాల విద్యార్థుల వద్దకు వెళ్లి ఎల్ఎల్ఆర్ ఇవ్వడం జరిగిందన్నారు. ఆర్‌టిఎ కార్యాలయపు సిబ్బంది కళాశాల ఆవరణలోనే అర్హులైన విద్యార్థులకు ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారా వివరాలు నమోదు చేసుకుని లైసెన్సులు అందజేశారు. విద్యార్థులు కళాశాల మాని కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా వారి వద్దకే వచ్చి లైసెన్సులు మంజూరు చేస్తున్నా మన్నారు. అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఆర్.రాజేష్ కుమార్ ఏఎ రామచంద్రరావు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ శిబిరం

రెడ్డిగూడెం : సర్వశిక్షాభియాన్ ఆధ్వర్యంలో ఫిజియోథెరపీ శిబిరం బుధవారం నిర్వహించారు. ప్రత్యేక వికలాంగులు 12 మందికి ఫిజియోథెరపీ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రెడ్డిగూడెం విద్యావనరుల కేంద్రంలో ప్రతి బుధవారం నిర్వహించే ఈ శిబిరాన్ని వికలాంగుల తల్లిదండ్రులు ఉపయోగించు కోవాలని కోరారు. ఐఇఆర్‌టి రవీంద్ర పాల్గొన్నారు.

జనవరి 4 నుండి 14వ తేదీ వరకు మండలంలో జుజ్జూరు గ్రామంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి ఆటలు యువజన మైత్రీ బాటలు ఏర్పాటుకు వీరులపాడు, కంచికచర్ల మండలంలో క్రికెట్ పోటీలు ఏర్పాటు చేసినట్లు యువజన సంఘం నాయకులు పరిటాల రాజు, తమ్మిశెట్టి శివశంకర్, సతీష్, షాదీక్‌లు తెలిపారు.

జన్మభూమి గ్రామసభలు



నందిగామలో సీమంతాలు

ప్రజాశక్తి - నందిగామ

ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేదలకు అందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నందిగామ నగర పంచాయతీ చైర్ పర్సన్ వై.పద్మావతి అన్నారు. బుధవారం నందిగామ నగర పంచాయతీ పరిధిలో 3,4 వార్డుల్లో జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. జన్మభూమి కార్యక్రమంలో పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ వై.పద్మావతి అన్నారు. అనంతరం గర్భిణులకుసీమంతాలు నిర్వహించారు. ఎఎంసి చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, టిడిపి పట్టణ అధ్యక్షు లు కొండూరు వెంకట రమణ, కౌన్సిలర్ రసూల్‌బీ, సరికొం డ రవీంద్రబాబు, టిడిపి నాయకులు షేక్ గౌస్, టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు, వడ్డేల్లి శ్రీనివాసరావు, ఖాజా, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కంచికచర్ల: గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసమే ప్రభుత్వం జన్మభూమి మా ఊరు కార్యక్రమం చేపట్టిందని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. మండలంలోని పేరకలపాడు, గండేపల్లి గ్రామాల్లో ఆయా గ్రామసర్పంచుల అధ్యక్షతన బుధవారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేరకలపాడు గ్రామంలో మూడున్నరేళ్ళ కాలంలో రూ.4.77 కోట్లు, గండేపల్లి గ్రామంలో రూ.3.25 కోట్లతో అభివృద్ధి పనులు చేసినట్లు చెప్పారు. దీంతో పాటు గ్రామాల్లో అర్హత కలిగిన వారికి ఫెన్షన్లు ఇళ్ళస్థలాలు, ఇళ్లు, రేషన్‌కార్డులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వేల్పుల ప్రశాంతి, జెడ్పీటీసీ కోగంటి బాబు, ఎఎంసి ఛైర్మన్ నన్నపనేని లక్ష్మినారాయణ, మండల ప్రత్యేకాధికారి సుజాత, ఎంపిడిఓ వై పిచ్చిరెడ్డి, తహశీల్దార్, పద్మజ, ఎంఇఓ ఎల్ చిట్టిబాబు వివిధ శాఖల అధికారులు రవికుమార్, రవితేజ, శివాజి, నరసింహారావు, సిడిపిఓ రత్నకుమారి, సర్పంచ్ వీరనారాయణమ్మ, కవలం శ్రీనివాసరావు, పాల్గొన్నారు.



కంచికచర్లలో..

జగ్గయ్యపేటరూరల్: మండలంలోని బండిపాలెం, వేదాద్రి గ్రామాల్లో జన్మభూమి మన ఊరు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల జన్మభూమి ప్రత్యేకాధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామసర్పంచు లు పెంట్యాల లక్ష్మి, పసుమర్తి జగజ్జీవనరావు అధ్యక్షతన జన్మభూమి మన ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ మాట్లాడారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణుకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ ఎస్‌యు ప్రసాద్; సూపర్నెంట్ రాజు, ఇఓపిఆర్‌డి ప్రభాకరరావు, ఎఇ శ్రీనివాసరావు, ఎంఇఓ రవీంద్రనాయక్, ఎపిఓ జనార్ధన్, ఎపిఎం మహేష్, ఏఓ ఖాసిం, ఎఇ నాయక్, అంగన్‌వాడీ, ఆశావర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



జగ్గయ్యపేట రూరల్‌లోఫెన్షన్ పత్రాల పంపిణీ



చెక్కులు అందజేస్తున్న తాతయ్య

పెనుగంచిప్రోలు: గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మభూమి మా ఊరు కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపట్టారని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ పేర్కొన్నారు. మండల పరిధిలోని తోటచర్ల గ్రామంలో సర్పంచ్ రామనాధం అధ్యక్షతన వెంకటాపురం గ్రామంలో సర్పంచ్ మార్కపూడి సుగుణమ్మ అధ్యక్షతన బుధవారం జన్మభూమి మా ఊరు కార్యక్రమం జరిగింది. తోటచర్ల గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీ నుండి సాగర్ జలాలు కాలువలకు వస్తాయని, ఆ క్రమంలోనే నవాబుపేట గ్రామ చెరువును సాగర్ జలాలతో నింపి తోటచర్ల గ్రామానికి తాగు, సాగునీరు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఈశ్వరరావు, నందిగామ పసుసంవర్ధక శాఖ ఎడి శ్రీనివాసులు, తహశీల్దార్ నాగేశ్వరరావు, ఎంపిడిఓ వై శ్రీనివాసరెడ్డి, ఎంపిపి వెల్దిజ్యోతి, జెడ్పీటీసీ గింజుపల్లి శ్రీదేవి, వైద్యాధికారి అనిల్‌కుమార్, ఉపసర్పంచ్ వేముల సైదేశ్వరరావు, ఎఓ లక్ష్మిరెడ్డి, ఎంఇఓ నాగిరెడ్డి,పాల్గొన్నారు.

వెంకటాపురం గ్రామంలో ఆందోళన: వెంకటాపురం గ్రామం లో నిర్వహించిన గ్రామసభల్లో వైసిపి ఎస్సి సెల్ నాయకుడు మార్కపూడి గాంధీ ఆధ్వర్యంలో కొంతసేపు గ్రామసభలు అడ్డుకుని ఆందోళన చేశారు. అర్హులైన వారికి ఫెన్షన్లు ఇవ్వడం లేదని, జన్మభూమి కమిటీని రద్దు చేయాలని, ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి భద్రమ్మ, అధికారులు పాల్గొన్నారు.

పేదలకు భరోసా చంద్రన్న బీమా

కంచికచర్ల: పేద ప్రజలకు చంద్రన్నబీమా పథకం భరోసా ఇస్తుందని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. కంచికచర్ల మండలం పేరకలపాడు, గండేపల్లి గ్రామాల్లో అనారోగ్యంతో బుధవారం మృతి చెందిన ఇరువురికి మట్టి ఖర్చుల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.5 వేలు చొప్పున పంపిణీ చేశారు. అంగడాల వెంకాయమ్మ ఆకస్మికంగా మృతి చెందడంతో ఆమె భర్త శ్రీనివాసరావుకు, గండేపల్లి గ్రామంలో కటారపు సురేష్ అనే వ్యక్తి జ్వరంతో మృతి చెందడంతో సురేష్ మట్టిఖర్చుల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు రూ.5 వేలు నగదును చంద్రన్నబీమా కింద ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, జెడ్పీటీసీ కోగంటి బాబు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ నన్నపనేని లక్ష్మినారాయణ, టిడిపి నాయకులు శ్రీనివాసరావు, మందడపు రామకృష్ణ, బొక్కా దేవదానం తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య విద్య కుటుంబంపై అవగాహన

జగ్గయ్యపేటరూరల్: 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా 2వ రోజు కుటుంబం ఆరోగ్య విద్యపై మండలంలోని అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గౌరవరం, చిల్లకల్లు, షేర్‌మహ్మద్‌పేట, బండిపాలెం, జయంతిపురం తదితర గ్రామాల్లో ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. పాఠశాల విద్యార్ధులతో కబడ్డీ, కోకో, రింగ్ వంటి ఆటలు నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు సుబ్బారావు, మాధవి, శ్రావణ్‌కుమార్, విఆర్ఓ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ప్రవీణ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

యాచకులకు అన్నదానం

నందిగామ: లయన్స్ క్లబ్ నందిగామ ఆధ్వర్యంలో బుధవారం శివాలయంలో యాచకులకు అన్నదానం నిర్వహించారు. లయన్స్ క్లబ్ కార్యదర్శి డా.కె.లక్ష్మీకాంత్ సౌజన్యంతో యాచకులకు అన్నదానం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు తొర్లికొండ సీతారామయ్య, చల్లా వెంకట నరసయ్య, గన్నవరపు అప్పారావు, మహంకాళి సూర్యప్రకాశరావు, మారం సత్యనారాయణ, చల్లా గాంధీ, గాజుల రాజేశ్వరరావు పాల్గొన్నారు.

లాటరీ పద్ధతిలో ఎడ్లబళ్లు ఎంపిక

పెనుగంచిప్రోలు: ఈ నెల 8వ తేదీన జరగనున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి రంగుల మహోత్సవానికి సంబంధించి అమ్మవారిని రంగుల మండపం వద్ద నుండి జగ్గయ్యపేట రంగుల మండపం వద్దకు శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని సహదేవతా మూర్తులను తరలించేందుకు బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో లాటరీ ద్వారా రైతుల ఎడ్లబళ్ళను ఎంపిక చేశారు. సుమారు 600ల మందికి పైగా రైతులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పేర్లు నమోదు చేసుకోగా తహశీల్దార్ కె నాగేశ్వరరావు, ఎస్ఐ అవినాష్, ఛైర్మన్ కర్ల వెంకటనారాయణ ఆధ్వర్యంలో లాటరీ ద్వారా రైతుల ఎడ్లబళ్ళను ఎంపిక చేశారు. శ్రీ తిరుపతమ్మ అమ్మవారు – గోళ్ళమూడి బాలఆదిత్య గోపయ్య స్వామివారు కొత్తపల్లిసతీష్‌కుమార్, ఉన్నఊరు అంకమ్మవారు కూసు రామగోపిచౌదరి, వినుకొండ అంకమ్మవారు గుడిమెట్ల శంకర్, మద్ది రావమ్మ అమ్మవారు ఆలవాల రాము, గుర్రపు వాహనం బొల్లేపల్లి పుల్లారావు, ఉత్సవ మూర్తులు అమ్మవారు కర్ల గోపిసాయి, ఉత్సవ మూర్తుల గోపయ్య స్వామి వారు శీలం కృష్ణయ్య, మల్లయ్య స్వామివారు బుద్ధవరపు అప్పారావు, చంద్రమ్మ అమ్మవారు పెనుగొండ వెంకటేశ్వరరావు రైతులకు చెందిన ఎడ్లబళ్ళను లాటరీ ద్వారా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఎఇఓ మేడా గోపాలరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ


పెనుగంచిప్రోలు: పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన కూర్మాల వాసు కుమారుడు కార్తిక్ అను బాలుడికి వినికిడి లోపం ఉన్నందున శస్త్ర చికిత్సకు అవసరమైన రూ.5.20లక్షల చెక్కును బుధవారం స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ బాధితులకు పంపిణీ చేశారు. వెంటనే బాలుడికి శస్త్రచికిత్స చేయించుకుని ఆరోగ్యంగా తిరిగి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం ఛైర్మన్ కర్ల వెంకట నారాయణ, ఆర్యవైశ్య ప్రముఖులు స్వామి మురళి, స్వామి రవికుమార్, దివ్వెల మల్లేశ్వరరావు, దివ్వెల మోహనరావు, పాల్గొన్నారు.

4నుండి డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

వీరులపాడు: జనవరి 4 నుండి 14వ తేదీ వరకు మండలంలో జుజ్జూరు గ్రామంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి ఆటలు యువజన మైత్రీ బాటలు ఏర్పాటుకు వీరులపాడు, కంచికచర్ల మండలంలో క్రికెట్ పోటీలు ఏర్పాటు చేసినట్లు యువజన సంఘం నాయకులు పరిటాల రాజు, తమ్మిశెట్టి శివశంకర్, సతీష్, షాదీక్‌లు తెలిపారు. విలేకర్లతో మాట్లాడుతూ గత ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో ఆటలు నిర్వహించు కోవటానికి ఐదు ఎకరాల సామర్థ్యంలో క్రీడలు నిర్వహిస్తామని హామీ ఇచ్చి మూడున్నరేళ్లు అవుతున్నా ఇంత వరకు క్రీడా మైధానం ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ సమస్యలతో పెద్ద ఎత్తున విద్యార్థులు పోరాటం చేస్తున్నారని, ఉద్యోగం రిక్రూట్‌మెంటు చేపట్టలేదని ఆరోపించారు. గ్రామాల్లో నిరుద్యోగులకు ఏ పని పాట లేకపోవటం వల్ల, కోడి పందాలు, దురవ్యసనాలకు బానిసలు అవుతున్నారని అన్నారు. యువజన విద్యార్థులకు కోడి పందాలు, జూదాలు, మద్యం వ్యసనాలకు బానిసలు అవుతున్నారని అన్నారు. మొదటి బహుమతి 10,116తో పోలా రాంబాబు సౌజన్యంతో ఏర్పాటు చేశారని, 2వ బహుమతి పత్తిపాటి నారాయణమ్మ, శిరిష, అక్షర స్కూలు ప్రిన్సిపాల్ జ్ఞాపకార్థం రూ.7,116లు, 3వ బహుమతి మగిణం వినయ్‌కుమార్ సాఫ్టవేర్, బెంగులూరు వారి సౌజన్యంతో రూ.5,116 అందజేయటం జరిగిందని, పోటీల్లో గెలుపొందిన వారికి జనవరి 14వ తేదీన బహుమతులు అందజేయటం జరుగుతుందన్నారు. డివైఎఫ్ఐ ఏర్పాటు చేసిన ఆటల పోటీలకు గ్రామ పెద్దలు పసుపులేటి సాయిబాబు, పోలా పుల్లారావు, ఎంపిటిసి నాగుల్ మీరా, వైసిపి నాయకులు కొమ్ము మదు, పోలా రాంబాబు, ఎస్ఎఫ్ఐ మాజీ డైరెక్టరు లాల్ అహమ్మద్ గౌస్ తదితరులు సహకరిస్తున్నట్లు చెప్పారు.

ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు : వీరులపాడు మండల స్థాయిలో సంక్రాంతి సంబరాలు సందర్భంగా ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఐద్వా మండల కార్యదర్శి చాంద్‌బేగం తెలిపారు. ముగ్గుల పోటీల్లో పాల్గొనే వారు 14వ తేదీ ఉదయం 10 గంటల లోపు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. కమిటీ వారు సూచించిన స్థలంలోనే ముగ్గులు వేయాలని, ఎవరి ముగ్గులు వారే తెచ్చుకోవాలని, వయస్సుతో సంబంధం లేకుండా అందరు పాల్గొనాలని కోరారు.

వడ్డెర్లను ఎస్టీ జాబితాలో చేర్చాలి



మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ప్రజాశక్తి-జగ్గయ్యపేటరూరల్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వడ్డెరలు చాలా వెనుకబడిన వారుగా ఉన్నారని, వీరిలో చైతన్యం తీసుకొచ్చి ఎస్‌టి జాబితాలో చేర్చేందుకు విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్(నాని), రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడితో చర్చించాలని వడ్డెరసంఘం అధ్యక్షులు ఉప్పుతోళ్ళ శ్రీనివాసరావు అన్నారు. మండలం లోని చిల్లకల్లు గ్రామంలో బుధవారం ఆయన మాట్లాడుతూ వడ్డెరలు మట్టిపని, రాళ్ళుకొట్టే పనులు చేస్తూ చాలాదుర్భర జీవితం అనుభవిస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వడ్డెరలను ఎస్‌టి జాబితాలో చేర్చాలని, వడ్డెరలు మహారాష్ట్ర కర్నాటక రాష్ట్రాల్లో ఎస్‌టిలుగా ఉన్నారని, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం బిసి ఎ జాబితాలో ఉన్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, ఎంపి సైతం వడ్డెరలను ఎస్‌టి జాబితాలో చేర్చేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో వేణు, రాంబాబు, గోపి, శ్రీనివాస్‌లు ఉన్నారు.

మహాపాదయాత్ర పోస్టర్లు ఆవిష్కరణ

నందిగామ : 2018–19 నాటికి పోలవరం ప్రాజెక్టు పనులన్ని పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ నందిగామ నియోజకవర్గ ఇన్‌చార్జి వేల్పుల పరమేశ్వరరావు డిమాండ్ చేశారు. జనవరి 7, 8, 9 తేదీల్లో పోలవరం కోసం కాంగ్రెస్ పార్టీ మహా పాదయాత్ర వాల్ పోస్టర్లను బుధవారం నందిగామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. తూర్పు గోదావరి జిల్లా ధవళేశ్వరం నుండి 7వ తేదీన పశ్చిమ గోదావరి జిల్లా పోలవరం వద్ద ముగుస్తుందని తెలిపారు. 10వ తేదీన పోలవరంలో సామూహిక సత్యాగ్రహం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పిసిసి అధ్యక్షులు రఘువీరారెడ్డి పాదయాత్ర ప్రారంభించి పాల్గొంటారని అన్నారు. రాష్ట్రానికి ఆర్థిక భారం లేకుండా కేంద్రమే పోలవరంను పూర్తి చేయాలన్నారు. నిర్వాసితులకు పూర్తి న్యాయం చేయాలన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలన్నారు. టిడిపి, బిజెపిలు, ప్రాజెక్టు నిర్మాణాన్ని కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంటుందనే నిందలు వేస్తూ అబద్ధపు ప్రచారాన్ని చేస్తున్నాయని వాస్తవాలను ప్రజల దృష్టికి తీసుకువస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు తలమాల డేవిడ్ రాజు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపు నరేంద్ర, డిసిసి అధికార ప్రతినిధి గింజుపల్లి అనిల్, నన్నెబోయిన చిట్టిబాబు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా లక్షతులసీ పూజలు

పెనుగంచిప్రోలు: స్థానిక తూర్పు బజారు శ్రీ కోదండ రామాలయంలో ధనుర్మాసం బుధవారం పురస్కరించుకుని శాస్త్రోక్తంగా లక్షతులసీ పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు పారంకుశం రంగాచార్యులు, అనిల్‌కుమార్ చార్యులు, పూజలు నిర్వహించారు.



మాట్లాడుతున్న ఎన్‌సిహెచ్.శ్రీనివాస్

విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించాలి : సిఐటియు

నూజివీడు: విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను ప్రభుత్వం క్రమబద్ధీకరించాలని సిఐటియు పశ్చిమ కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం భోజన విరామ సమయంలో విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక ఎలక్ట్రికల్ డిఈ కార్యాలయం ముందు కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. పీస్ రేటు రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అలాగే ఈ నెల 27వ తేదీ నుండి విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు నిర్వహించే సమ్మెకు సిఐటియు పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. ప్రభుత్వం భేషజాలకు పోకుండా న్యాయబద్ధంగా పోరాటం చేస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలను ముఖ్యమంత్రి నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. 3045 సంఘం నాయకులు రమేష్, సతీష్, చందు, సిఐటియు పట్టణ కార్యదర్శి జి.రాజు, యునైటెడ్ ఎలక్ట్రిసిటి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షుడు ఎస్‌డి.మూస, డివిజన్ అధ్యక్షుడు ఎం.సుధాకర్, కార్యదర్శి ఎస్.నాగరాజు, ఐ.కృష్ణ, సర్వేశ్వరరావు, సీతారాం, జీవన్, కిరణ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

రెండుగా చీలిన పాలకవర్గం

తెలుగుదేశం పార్టీకి కంచుకోటైన కంచికచర్ల మండలంలో మండల పరిషత్ పాలకవర్గం రెండుగా చీలిపోయింది. ఏడాది కాలంగా మండలంలోని ఇద్దరు నాయకుల మధ్య ఏర్పడ్డ వివాదం తారాస్థాయికి చేరింది. చివరికి మండల పరిషత్ పాలకవర్గం రెండుగా చీలిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏడాది కాలంగా కంచికచర్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించే సమయంలో ఎప్పుడు ఏ గొడవ జరుగుతుందోనని సందిగ్ధంగా ఉంది. ప్రస్తుతం ఎంపిపిగా ఉన్న వేల్పుల ప్రశాంతికి వ్యతిరేకంగా మిగతా సభ్యులందరూ ఓ గ్రూపుగా మారి అభి వృద్ధి పనులకు నిధులు కేటాయించే విషయంలో ఘర్షణ పడుతున్నారు. మండల పరిషత్ పాలక వర్గంతో పాటు మండలంలోని నాయకులు, కార్యకర్తలు కూడా రెండు గ్రూపులుగా చీలిపోయారు. వివాదం తారా స్థాయికి చేరినప్పటికీ రెండు గ్రూపులను కూర్చోబెట్టి సమ స్యను పరిష్కరిం చడంలో స్థానిక ఎమ్మెల్యే తంగి రాల సౌమ్య కానీ, మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు కానీ చొరవ తీసుకోలేదు.

- ఎంపిపిXసభ్యులు
- ఎంపిటిసిలకు జెడ్పీటీసీ వత్తాసు
- ఏడాది కాలంగా కంచికచర్ల మండల పరిషత్‌లో గ్రూపుల పోరు
- సమస్యను పరిష్కరించలేకపోయిన ఎమ్మెల్యే, మంత్రి



ప్రజాశక్తి-కంచికచర్ల

కంచికచర్ల మండల పరిషత్‌లో 20 మంది ఎంపిటిసిలకుగానూ అధికార టిడిపికి 15 మంది, వైసిపికి ఐదుగురు సభ్యులు ఉన్నారు. అధికార పార్టీ తరపున కీసర ఎంపిటిసి వేల్పుల ప్రశాంతి ఎంపిపిగా ఉన్నారు. జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో వైసిపికి చెందిన కంచికచర్ల ఎంపిటిసి సభ్యురాలు నిమ్మగడ్డ కరుణ టిడిపిలోకి చేరారు. దీంతో టిడిపి సభ్యుల సంఖ్య 16కు చేరింది. ఏడాదిక్రితం ఎంపిపి వేల్పుల ప్రశాంతి భర్త వేల్పుల రమేష్‌కు మండల టిడిపి అధ్యక్షులు జెడ్పీటీసీ కోగంటి బాబుకు మధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయి. మండల టిడిపి అధ్యక్షుడిగా ఉన్న కోగంటి బాబు గడిచిన పదేళ్ళుగా మండలంలో పార్టీని ఏకతాటిపై నడిపిస్తున్నారు. వేల్పుల రమేష్, కోగంటి బాబుల మధ్య విభేధాలు రావడంతో ఏడాది నుంచి కంచికచర్ల తెలుగుదేశం పార్టీ లోనూ, కంచికచర్ల మండల పరిషత్ పాలకవర్గంలోనూ రెండు గ్రూపులు మొదలయ్యాయి. మండల పరిషత్ పాలకవర్గంలో అధికార పార్టీకి చెందిన 14 మంది ఎంపిటిసిలు, మండల పార్టీ అధ్యక్షుడు, జెడ్పీటీసీ కోగంటి బాబు గ్రూపుగా ఉంటు న్నారు. ఎంపిపి వేల్పుల ప్రశాంతికి వ్యతిరేకంగా పని చేస్తున్నారు. ఏడాది క్రితమే ఎంపిపి వేల్పుల ప్రశాంతిని దింపి ఆస్థానంలో వేరే వారికి కేటాయించే విధంగా సభ్యులందరూ పావులు కది పారు. అది సాధ్యం కాకపోవడంతో రెండు గ్రూపుల మధ్య వైరం రోజురోజుకూ పెరుగు తోంది. గతంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎంపిపిని సభ్యులందరూ వ్యతిరేకించారు. గత నెల 30వ తేదీన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించే విషయంలో ఎంపిపి, సభ్యుల మధ్య వివాదం తలెత్తి ఘర్షణలకు దారితీసింది. కంచికచర్ల మండలంలో కీసర, పెండ్యాల గ్రామాల్లో రూ.5 లక్షలతో అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తూ సప్లమెంటరీ ఎజెండాలో ఎంపిపి తీర్మానం ప్రవేశపెట్టారు. పెండ్యాల గ్రామంలో ఆమెకు తెలియకుండా ఎంపిపి ఏకపక్షంగా వ్యవహరించి నిధులు ఎలా కేటాయిస్తారని ఆ గ్రామ ఎంపిటిసి అల్లీపాషా వ్యతిరేకించారు. అల్లీపాషాకు మద్ధతుగా మిగతా సభ్యులంతా నిలిచి సమావేశంలో ఎంపిపి ప్రవేశ పెట్టిన తీర్మానాలను వ్యతిరేకించారు. ఈ సమయంలో ఎంపిపి, సభ్యుల మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. ఒకానొక దశలో తోపులాట జరిగింది. విషయం తెలిసి పోలీసులు వచ్చి ఘర్షణను సముదాయించారు. కంచికచర్ల మండల పరిషత్ పాలకవర్గం రెండుగా చీలిపోవడంతో అధికారులు కూడా తలలు పట్టుకుంటున్నారు. ఇదిలా ఉండగా ఎంపిపి వేల్పుల ప్రశాంతి, ఆమె భర్త వేల్పుల రమేష్ తమను సంప్రదించకుండా గ్రామంలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నారని, అదేమని ప్రశ్నిస్తే తమపై దూషణలకు దిగుతున్నారంటూ ఎంపిటిసి సభ్యులందరూ స్థానిక టిడిపి నాయకులతో కలిసి ఆదివారం స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఫిర్యాదు చేశారు. ఎంపిపి వేల్పుల ప్రశాంతిని పదవి నుంచి దింపి మరొకరిని కూర్చోబెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపిటిసిలు అందరూ పావులు కదుపుతున్నట్లు సమాచారం. ఎంపిపి, ఆమె భర్త రమేష్‌లతో కలిసి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, దేవినేని ఉమామహేశ్వ రరావును కలిసి గోడు వెళ్ళ బోసుకున్నట్లు తెలిసింది. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, మంత్రి ఉమాలు కలుగచేసుకుని సమస్యను సర్దుమణిగేలా చేయా లని లేకపోతే రాబోయే కాలంలో పార్టీకి గడ్డు పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉందని అంటున్నారు.

మత్స్యశాఖ పనితీరుపై నిడమర్రు సర్పంచ్ ఆగ్రహం



అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సర్పంచ్

కృత్తివెన్ను: కృత్తివెన్ను మండలం నిడమర్రు పంచాయతీలో బుధవారం ఏర్పాటుచేసిన జన్మభూమి... మాఊరు కార్యక్రమంలో సర్పంచ్ బసవాని బంగార్రాజు మత్స్యశాఖ పనితీరుపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ శాఖ అర్జీలకే పరిమితమౌతుందని, 10 కిలోమీటర్లు సముద్ర తీర ప్రాంత గ్రామమన్నారు. గ్రామంలో నాలుగు మత్స్యకార సొసైటీల్లో 1000 మంది సభ్యులు ఉన్నారన్నారు. ఎనిమిది ఐనాలు, 50 బోట్లతో సముద్ర వేట జరుగ ుతుందని, ఇటీవల కాలంలో మత్స్యకారుని బోటు మునిగిపోయిందని, వలలు, బోట్లకు అర్జీలు తీసుకున్నారే గానీ ఎలాంటి సహకారం అందించ లేదని పేర్కొన్నారు. సముద్ర వేట నిషేధకాలంలో మత్స్యకారులకు అందించే సబ్సిడీలు అందించలేదని తెలిపారు. ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నిస్తే బ్యాంకు అకౌం ట్లలో తేడా ఉందని కుంటిసాకులు చెబుతున్నారన్నారు. మత్స్యకారులకు లైఫ్ జాకెట్లు, ఐస్‌బాక్స్‌లు ఇవ్వాలన్నారు. వనామి, చేపలు, రొయ్యలు, పండుగొప్ప చెరువులకు బీమా సౌకర్యం కల్పిస్తామని ఒక్కొక్క రైతు నుంచి రూ.500 నుండి 1000 వరకు డిడిలు తీయించుకున్నారని, దానికి సమాధానం చెప్పడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. మత్స్యకారులు రేయింబవళ్లు సమయాన్ని బట్టి వేటకు వెళు తున్నారని, మహిళలు భోజనం పట్టుకొని వెళ్లే మార్గంలో విద్యుత్ సౌకర్యం లేదన్నారు. స్పెషల్ ఆఫీసర్ ఎన్.వి.సత్యనారాయణ మాట్లాడుతూ మత్స్యశాఖ పనితీరుపై కలెక్టర్‌కు నివేదిక అందిస్తామని, జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో అధికారులు నివేది కలతో రావాలన్నారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా అందరూ మరుగుదొడ్లు నిర్మించుకొని వినియోగిం చుకోవాలని సూచిం చారు. గ్రామంలో మంజూరైన ఇళ్లను ప్రారంభించాలని కోరారు. అర్హులకు పింఛన్లు, రేషన్‌కార్డులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి ఒడుగు తులసీరావు, ఎఎంసి గుడిశేవ మహాలక్ష్మీ, ఎంపిపి వలవల సత్యనారాయణ, వైస్‌ఎంపిపి తమ్ము మురళీ, తహశీల్దార్ వి.వి.భరత్‌రెడ్డి, ఎంపిటిసి జెళ్లా విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

నేడు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవనం ప్రారంభం



డిజిటల్ స్క్రీన్‌ను పరిశీలిస్తున్న జిల్లా అదనపు న్యాయమూర్తి, న్యాయమూర్తులు, న్యాయవాదులు

తిరువూరు : దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా తిరువూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో నూతంగా నిర్మించిన అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవనాన్ని డిజిటట్ స్క్రీన్ ద్వారా హైకోర్టు జడ్జి రామసుబ్రహ్మణ్య హైదరాబాద్‌లో నేడు సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభించనున్నట్లు జిల్లా 12వ కోర్టు అడిష నల్ జడ్జి వేణుపాలరావు తెలిపారు. బుధవారం ఆయన కోర్టును సందర్శించి డిజిటల్ స్క్రీన్ ఏర్పాట్లను పరిశీలించారు. హైకోర్టు నుండి డిజిటల్ స్క్రీన్ ద్వారా ఈభవాన్ని ప్రారంభిస్తారన్నారు. టెక్నాలజీ రంగంలో వచ్చిన మార్పులను సదినియోగం చేసుకుంనేందుకు దీనిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అనేక వ్యయప్రయాసాలతో హైదరాబాద్ నుండి జడ్జి ఇక్కడకు రాకుండా డిజిటల్ ద్వారా ప్రారంభోత్సవం చేయిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ జడ్జి రాము, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజవరపు శ్రీనివాసరావు, న్యాయవాదులు సంక్రాతి జనార్ధనరావు, వాకదాని లక్ష్మీనారాయణ, పల్లెపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సమాజంలో మార్పురావాలి : ఎస్పీ త్రిపాఠి

మైలవరం : సమాజంలో మార్పు వస్తేనే నేరాలు తగ్గుతాయని జిల్లా ఎస్పీ త్రిపాఠి పేర్కొన్నారు. సాధారణ తనిఖీలలో భాగంగా బుధవారం ఆయన మైలవరం పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి రికార్డులను పరిశీలిం చారు. అనంతరం నూజివీడు డిఎస్పీ వి.శ్రీనివాసరావు, సిఐ రామచంద్రరావు, ఎస్‌ఐ రామకృష్ణతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. జిల్లాలో గతంకంటే నేరాలసంఖ్య బాగాతగ్గిందని, ఇందుకు పోలీసులు, పాత్రికేయుల పాత్రే కీలంగావుందన్నారు. కోడిపందేల నిర్వాహణపై విలేకర్లుకు అడిగిన ప్రశ్నకు ఆయన స్పందిస్తూ హైకోర్టు ఆదేశాలు స్పష్టంగా ఇచ్చిందన్నారు. కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే మండలంలో పలువురు కోడిపందేల నిర్వాహకులపై బైడోవర్ కేసులు నమోదు చేశామన్నారు. జిల్లా 200 మందిపై ఈవిధమైన కేసులు పెట్టామన్నారు. హైవేలపై తరచూ జరిగే ప్రమాదాలను విలేకర్లు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై వాహనాలు నడుపుతున్నారని, ఎన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టినా హెల్మెట్, కారు సీటుబెల్టు పెట్టు కోకపోవడం వల్ల ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్నారని, ముందు ప్రజలలో మార్పు రావాలన్నారు. పోలీసుల ఆదేశాలను పాటిస్తే ప్రమాదాలను కొంతమేరకు నిరోధించవచ్చునన్నారు.



విలేకర్లతో మాట్లాడుతున్న ఎస్పీ